



## ప్రయాణికుడికి క్షమాపణ చెప్పిన ఎయిర్ ఇండియా

(- మిగిలినది 7వ పేజీలో )

TELTEL/2021/81079 తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

సోమవారం, ఏప్రిల్ 08, 2024 సంపుటి : 4 సంచిక : 181 వెల : రూ. 6.00 పేజీలు : 09

హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDHRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

## 8న ఖగోళ అద్భుతం

-50ఏళ్ల తర్వాత కనువిందు చేయబోతున్న సుదీర్ఘ సంపూర్ణ సూర్యగ్రహణం



**అక్షర విజేత :** ఈ నెల 8న ఖగోళ అద్భుతం జరుగబోతున్నది. ఈ ఏడాది తొలి సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడబోతున్నది. సాధారణంగా భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుందన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో చీకటిగా మారుతుంది. అయితే భూమి, సూర్యునికి మధ్య వచ్చిన చంద్రుడు వృత్తాకారం సూర్యుడిని పూర్తిగా కప్పేస్తే సంపూర్ణ సూర్యగ్రహణం సంభవిస్తుంది. దాంతో సూర్య కిరణాలు భూమిని చేరుకోలేవు. భూమిపై కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా అంధకారం ఆవరిస్తుంది. సూర్యగ్రహణం నేపథ్యంలో అమెరికాలోని చాలా ప్రాంతాలు నిశీధిలోకి వెళ్లనున్నాయి. గ్రహణం నేపథ్యంలో స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. గతేడాది అక్టోబర్ 14న రింగ్ ఆఫ్ ఫైర్ కనువిందు చేసిన విషయం తెలిసిందే. తాజాగా సంపూర్ణ సూర్యగ్రహణం కోసం ప్రజలంతా సిద్ధమవుతున్నారు. ఈ గ్రహణం మొదట మెక్సికోలో కనిపిస్తుంది. ఆ తర్వాత అమెరికాలోని టెక్సాస్, ఓక్లాహోమా, అర్కాన్‌సాస్, మిస్సోరి, ఇల్లినాయిస్, కెంటకీ, ఇండియానా, ఓహియో, పెన్సిల్వేనియా, న్యూయార్క్, వెర్మాంట్, న్యూ హ్యాంప్‌షైర్, మైన్ రాష్ట్రాల మీదుగా కెనడా వరకు వెళ్తుంది.

గ్రహణం నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో పూర్తిగా చీకట్లు కమ్ముకోనున్నాయి. అదే సమయంలో టెన్నెస్సీ, మిచిగాన్‌లోని పలు ప్రాంతాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం కనిపించనున్నది. అయితే, దాదాపు 50 సంవత్సరాల తర్వాత ఏర్పడబోతున్న సుదీర్ఘ సూర్యగ్రహణం ఇదే కావడం విశేషం. అయితే, ఈ సూర్యగ్రహణం మాత్రం భారత్‌లో కనిపించడం లేదు. భారత కాలమానం ప్రకారం 8న రాత్రి 9.12 గంటలకు ప్రారంభమై తెల్లవారు జామున 1.25 గంటలకు ముగుస్తుంది. ఈ గ్రహణం 4.39 గంటల పాటు ఉండనున్నది. దీంతో సూర్యగ్రహణం అత్యంత సుదీర్ఘమైన సూర్యగ్రహణమని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. అంతేకాదు సంపూర్ణ సూర్యగ్రహణ అద్భుతమైన దృశ్యం 50 సంవత్సరాల కిందట కనిపించిందని.. మళ్లీ ఇప్పుడు మాత్రమే కనిపిస్తుందని పేర్కొన్నారు. గతేడాది అక్టోబర్ 14న ఏర్పడిన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ గ్రహణాని కూడా ఓ ప్రత్యేకత ఉన్నది. సూర్యగ్రహణం సమయంలో అత్యంత అరుదుగా 'రింగ్ ఆఫ్ ఫైర్'గా ఆవిష్కృతమైంది. అమెరికా, మెక్సికో సహా దక్షిణ, మధ్య అమెరికాలోని పలు దేశాల్లో మాత్రమే కనువిందు చేసింది. ఈ దేశాల్లో 'రింగ్ ఆఫ్ ఫైర్' ఇంతకుముందు 2012లో కనిపించింది. మళ్లీ 2046లో మాత్రమే దర్శనం ఇవ్వనున్నది.

## రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

-ఇక గంటకు 160 కిలోమీటర్ల వేగంతో సెమీ హైస్పీడ్, లగ్జరీ ట్రైన్స్



**అక్షర విజేత ఢిల్లీ :** రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్. రాబోయే రోజుల్లో ప్రయాణం ఆహ్లాదకరంగా మారడంతో పాటు సులువు కానున్నది. సెమీ హైస్పీడ్, లగ్జరీ రైళ్ల వేగాన్ని పెంచేందుకు భారతీయ రైల్వేశాఖ సన్నాహాలు చేస్తున్నది. దాంతో 45 నిమిషాల నుంచి 4 గంటల వరకు సమయం ఆదాకానున్నది. ఢిల్లీ-ముంబయి మార్గంలో ప్రస్తుతం ఈ ఏర్పాట్లు చేస్తున్నది. విశేషం ఏంటంటే.. ఇందుకు ఎలాంటి ఛార్జీల పెంపు ఉండబోదని రైల్వే వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ – ముంబయి మధ్య నడిచే వందే భారత్ సెమీ హైస్పీడ్ రైలు ప్రస్తుతం 130 కిలోమీటర్ల వేగంతో నడుస్తుందని రైల్వే వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ రైలు వేగాన్ని 160 కిలోమీటర్లకు చేరనున్నది. అహ్మదాబాద్-ముంబయి, ముంబయి – ఢిల్లీ మధ్య రైల్వేశాఖ ట్రాక్‌లను అప్‌డ్రేట్ చేసింది.

(- మిగిలినది 2 వ పేజీలో )

## వరంగల్ స్థానంపై సీఎం నజర్



- అభిప్రాయ బేధాలు పక్కన పెట్టాల్సిందే
- అలసత్వం వహిస్తే మొదటికే మోసం
- పార్టీ, ప్రభుత్వ ప్రయోజనాలకే కావ్యకు టికెట్
- రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం
- ఆ దిశగా ఎక్కువ సీట్లలో కాంగ్రెస్ గెలవాలి
- నాయకులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం!
- ఎన్నికల వ్యూహంపై కీలక సమావేశం
- ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు హాజరు
- ప్రత్యర్థి పార్టీల బలాబలాలపై పరిశీలన

**అక్షర విజేత వరంగల్ :** వరంగల్ ఎంపీ స్థానం పైన రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రీకరించారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న తాజా పరిస్థితి, సర్వే రిపోర్టులు, విపక్షాల స్థితిగతులను వివరించి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేసేందుకు అవసరమైన వ్యూహాన్ని రచించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులతో ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ముందుగా నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకుల అభిప్రాయాలు తెలుసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితి, ముఖ్యంగా ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. బీజేపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి వెళ్ళిన అరూరి రమేశ్‌కు ఉన్న అనుకూల, ప్రతికూల అంశాలపై చర్చించారు.

(- మిగిలినది 2 వ పేజీలో )

## ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోతే తప్పుకోండి

-రాహుల్‌కు ప్రశాంత్ కిషోర్ సూచన



**అక్షర విజేత న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన ఫలితాలు రాకపోతే రాహుల్ గాంధీ వెనక్కి తగ్గే ఆలోచన చేయాలని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సూచించారు. ఆదివారం పీటీఐతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆచరణాత్మక ప్రయోజనాల కోసం పార్టీని నడుపుతున్నారని తెలిపారు. అయితే గత పదేళ్లలో కాంగ్రెస్‌కు విజయం అందించలేకపోయినప్పటికీ పక్కకు తప్పుకోవడం లేదా పార్టీ బాధ్యతలను పూర్తిగా మరొకరికి అప్పగించలేదని విమర్శించారు.

కాగా, తన అభిప్రాయం ప్రకారం ఇది కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. 'మీరు గత 10 సంవత్సరాలుగా విజయం సాధించకుండా అదే పని చేస్తున్నప్పుడు, విరామం తీసుకోవడం వల్ల నష్టమేమీ లేదు. ఐదేళ్ల పాటు మరొకరిని మీరు అనుమతించాలి. ఈ పని మీ అమ్మ చేసింది' అని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యానంతరం రాజకీయాలకు దూరంగా ఉండాలని సోనియా గాంధీ నిర్ణయించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. దీంతో 1991లో పీవీ నరసింహారావు ప్రధాని బాధ్యతలు చేపట్టారని అన్నారు.

మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచి నాయకుల ముఖ్య లక్షణం ఏమిటంటే, వారిలో ఏం లోపం ఉందో అన్నది వారికి తెలుసని, ఆ లోటును భర్తీ చేయడానికి వారు చురుకుగా వ్యవహరిస్తారని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'కానీ తనకు అన్నీ తెలుసని రాహుల్ గాంధీకి అనిపిస్తుంది. సహాయ అవసరాన్ని మీరు గుర్తించకపోతే ఎవరూ మీకు సహాయం చేయలేరు. తాను అనుకున్నది అమలు చేయగల వ్యక్తి తనకు అవసరమని ఆయన నమ్ముతాడు. అయితే అది సాధ్యం కాదు' అని అన్నారు.

కాగా, కాంగ్రెస్ పార్టీ పతనం అంచునకు చేరిందన్న వాదనను ప్రశాంత్ కిషోర్ ఖండించారు. కాంగ్రెస్‌ను కేవలం పార్టీగా చూడకూడదని అన్నారు. 'దేశంలో దాని ప్రాతినిధ్యాన్ని ఎప్పటికీ ముగించలేం. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ తన చరిత్రలో అనేకసార్లు అభివృద్ధి చెందింది, పునర్జన్మ పొందింది' అని అన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీ తన పనితీరులో, నిర్మాణాత్మక లోపాలతో బాధపడుతోందని తెలిపారు. వాటిని పరిష్కరించడం ఆ పార్టీ విజయానికి చాలా అవసరమని స్పష్టం చేశారు.

## భారత్‌పై యూఎన్ఓ జనరల్ అసెంబ్లీ చీఫ్ ప్రశంసలు

**అక్షర విజేత అంతర్జాతీయం :** భారత్‌పై ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డేనిస్ ఫ్రాన్సిస్ ప్రశంసల వర్షం కురిపించారు.



పేదరిక నిర్మూలన, కోట్లాది మంది ప్రజలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం చేయడంలో భారత్ పనితీరు అద్భుతమని కొనియాడారు. డిజిటలైజేషన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుందని తెలిపారు. ఉన్న చోట నుంచే చెల్లింపులు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. దీంతో ప్రపంచ వేదికపై భారత పోటీతత్వం పెరుగుతోందని ప్రశంసించారు.

## ఆకస్ ఒప్పందంలోకి జపాన్.. చైనాకు చేదు వార్త..!



**అక్షర విజేత అంతర్జాతీయం :** దక్షిణ చైనా సముద్రంలో చైనాను కట్టడి చేసేందుకు ఆకస్ కూటమిలోని దేశాలు కీలక ముందడుగు వేయనున్నాయని నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. ఆస్ట్రేలియా నౌకాదళానికి కీలకమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ల తయారీ ఒప్పందంమైన ఆకస్‌ను విస్తరించి దానిలోకి జపాన్‌ను కూడా తీసుకొనే అవకాశం ఉంది. త్వరలోనే దీనిపై చర్చలు మొదలుకానున్నట్లు తెలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికానే ఈ దిశగా చర్యలు ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ కూటమి కృత్రిమ మేధ, డ్రోన్లు, డీప్‌స్పేస్ రాడార్ల సాయంతో చైనాపై ఎల్లవేళలా నిఘా ఉంచే అవకాశం ఉందని గతంలో ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆకస్ కూటమిలోని రక్షణ మంత్రులు సోమవారం బేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఒప్పందంలోని పిల్లర్–2ను బలోపేతం చేయడంపై ప్రకటన చేయనున్నారనే ప్రచారం జరుగుతోంది.

(- మిగిలినది 2 వ పేజీలో )

## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తాం: సీఎం స్టాలిన్



**అక్షర విజేత పుదుచ్చేరి :** విపక్ష భారత కూటమి అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ వైతిలింగానికి మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పుదుచ్చేరి సీఎం రంగస్వామి కేంద్రం చేతిలో కీలుబొమ్మ అని విమర్శించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఈ ప్రాంతానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. ఇదిలా ఉండగా, ఇక్కడి ఏకైక ఎంపీ స్థానానికి ఈ నెల 19న పోలింగ్ జరగనుంది.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

అదే సమయంలో అహ్మదాబాద్-ముంబయి, ముంబయి-నాగ్డా లైన్లలో మొత్తం 126 రైలు వంతెనలు, 160 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ట్రాక్, ఓహెచ్‌ఈ, సిగ్నలింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేశారు. ఇందు కోసం రూ.6661.41కోట్లు ఖర్చయ్యాయి. అయితే, మిషన్ రాఫ్తార్ కింద ట్రాక్ అప్‌గ్రేడేషన్‌తో ఇప్పుడు సెమీ హైస్పీడ్ రైళ్లు 160 కి.మీ వేగంతో నడవనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. అయితే, ఛార్జీలపై ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొంటున్నారు. వేగం పెరగడంతో రన్నింగ్ టైమ్‌లో తేడా వస్తుందని చెబుతున్నారు. అన్ని వందే భారత్ రైళ్లు, శతాబ్ది, రాజధాని, దురంతో, తేజస్ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లను గంటకు 160 కిలో మీటర్ల వేగంతో నడవనున్నాయి. మిగతా రైళ్ల స్పీడ్ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. ప్రస్తుతం రైళ్ల టైమ్‌టేబుల్‌ని సైతం అప్‌డేట్ చేయబోతున్నారు. ఈ విషయంలో రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. అంతే కాకుండా ఈ మార్గాల్లో యాంటీ కొలిజన్ సిస్టమ్. పనులు చివరి దశలో ఉన్నాయి. పలుచోట్ల ట్రయల్స్ విజయవంతంగా జరిగాయి.

మిషన్ రాఫ్తార్ అంటే..? మిషన్ రాఫ్తార్ కింద ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్ల వేగాన్ని పెంచేందుకు భారతీయ రైల్వే కృషి చేస్తోంది. దాంతో పాటుగ గూడ్స్ రైళ్ల వేగాన్ని కూడా పెంచనున్నారు. మిషన్ రాఫ్తార్ కింద, ఈ రైళ్లన్నింటి సగటు వేగాన్ని మరింత పెంచనున్నారు. రైళ్ల వేగాన్ని పెంచేందుకు పూర్తి ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. ఇందులో ట్రాక్‌లు, సిగ్నల్ సిస్టమ్, ఓవర్ హెడ్ పరికరాలు, రైలు కోచ్‌లు, ఇంజిన్‌లను అప్‌గ్రేడ్ చేయనున్నారు. ప్రాజెక్టు కింద బైపాస్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. ఈ మిషన్ కింద, రైల్వే అన్ని డీజిల్ ఇంజిన్లు, మెము అంటే మెయిన్ లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్లుగా మార్చనున్నారు. భారతీయ రైల్వే మిషన్ రాఫ్తార్ కింద.. తక్కువ సమయంలో ఎక్కువ దూరాన్ని చేరుకోవాలనే లక్ష్యం నిర్దేశించుకుంది. లాంగ్ రూట్ రైళ్ల కోసం మిషన్ రాఫ్తార్ కింద రైళ్ల వేగాన్ని గంటకు కనీసం 160 కిలోమీటర్లకు పెంచేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. దీని కింద రైళ్లలో మార్పులే కాకుండా రైల్వేలోని మొత్తం మౌలిక సదుపాయాల్లో కూడా అవసరమైన మార్పులు చేస్తున్నారు. రైలు ప్రయాణంలో ఎలాంటి అడ్డంకులు ఎదురైనా తగ్గించే ప్రణాళిక సైతం ఇందులో ఉన్నది.

# ఆకస్ ఒప్పందంలోకి జపాన్.. చైనాకు చేదు వార్త..!

పిల్లర్-2 కింద సభ్యదేశాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్, జలగర్భ, హైపర్‌సోనిక్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, సైబర్ సాంకేతికను అభివృద్ధి చేయనున్నారు. ఇక ఈ ఒప్పందంలో మొదటి పిల్లర్ కింద ఆస్ట్రేలియాకు అణుశక్తి సబ్‌మెరైన్లు అందించనున్నారు. చైనాను కట్టడి చేయాలంటే టోక్యో ఈ కూటమిలోకి రావాలనే బలమైన వాదన ఉంది. అప్పుడే తైవాన్‌పై ఒకవేళ చైనా దాడిచేస్తే కట్టడి చేయడానికి అవకాశం ఉంటుందని జపాన్ మాజీ ప్రధాని టారో అసో పేర్కొన్నారు.

2023లో బ్రిటన్ ఫారెన్ అఫైర్స్ కమిటీ ఆకస్‌లోకి జపాన్, దక్షిణ కొరియాలను తీసుకోవాలని సూచించింది. జోబైడెన్ సర్కారు ఆసియాలోని జపాన్, ఫిలిప్పీన్స్ దేశాలతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు. కాగా ఈ కూటమి ఏర్పాటుపై చైనా ఇప్పటికే రుసరుసలాడుతోంది. ప్రాంతీయంగా ఆయుధ పోటీని ఈ ఒప్పందం ఎగదోస్తుందని వ్యాఖ్యానించింది.

# బీఆర్ఎస్ కు చిక్కు లెక్కగా మారిన వరంగల్

- ఒకనాడు గులాబీకి తిరుగులేని స్థానం
- టికెట్ దొరికితే గెలుపుపై గ్యారెంటీ
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో సీన్ రివర్స్
- 'చేతి'కి చిక్కిన బీఆరెస్ ముఖ్య నేతలు
- ఎంపీ అభ్యర్థి ఎంపిక కోసం వెతుకులాట
- రాజయ్య, జోరిక రమేష్, బోడ డిన్న, పెద్ది స్వప్న.
- . పరిశీలనలో ఈ నలుగురు నాయకుల పేర్లు
- వరంగల్ ఎంపీ పరిధిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే
- ఈ సెగ్మెంట్లలో బీఆరెస్ బలం తక్కువేమీ కాదు




**అక్షర విజేత వరంగల్ :** మబ్బులో నీళ్ళు చూసి కుండలో నీళ్ళు ఒలకబోసుకున్నట్లుగా బీఆరెస్ పరిస్థితి మారిపోయింది. అప్పటి వరకు బారులు తీరిన అభ్యర్థులు 'చే'జారడంతో ముఖ్య నేతల పరిస్థితి అయోమయంగా మారింది. ఉద్యమకాలంలో బీఆరెస్‌కు అన్ని రకాలుగా వెన్నుదన్నుగా నిలిచిన వరంగల్‌లో ఈ దుస్థితి రావడం కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. నిన్నటి వరకు నమ్మకస్థులనుకున్న బీఆరెస్ నేతలు రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ పెద్దలు ఇప్పుడు వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపిక కోసం అపసోపాలు పడుతున్నారు. అభ్యర్థిత్వం కోసం క్యూలైన్ కట్టిన పరిస్థితి నుంచి సమర్థనాయకుడిని వెతికేందుకు సతమతమవుతోంది. ఎంపీ క్యాండిడేట్ కోసం వివిధ పద్ధతుల్లో వడపోత ప్రారంభమైంది. అధిష్ఠానం అంతర్గతంగా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది

చేతికి చిక్కిన నేతలు బీఆరెస్‌లో మంచి స్థానం, పార్టీ పేరు మీద పోటీ చేస్తే చాలు వందశాతం విజయం సాధిస్తుందనే భరోసా కల్పించిన స్థానం వరంగల్. దీని కోసం పెద్ద సంఖ్యలో నాయకులు పోటీపడేవారు. ఇప్పుడు ఇదంతా గతం. అనేక రకాల చర్చోపచర్చలు, లెక్కల అనంతరం వరంగల్ ఎంపీ అభ్యర్థిగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కావ్యను ఎంపిక చేశారు. దీనికి ముందు పెద్ద ఎపిసోడ్ నడిచిన విషయం తెలిసిందే. రెండు పర్యాయాలు ఎంపీగా గెలిచిన పసునూరి దయాకర్‌కు ఈసారి టికెట్ నిరాకరిస్తున్నారనే చర్చ తొలి నుంచి సాగింది. ఈ క్రమంలో పసునూరి స్థానంలో వర్ధన్నపేట ఎమ్మెల్యేగా మొన్నటి ఎన్నికల్లో ఓటమిపాలైన అరూరి రమేశ్ టికెట్ ఆశిస్తున్నారనే వార్తలు వెలువడ్డాయి. అరూరి పట్టువదలని విక్రమార్కునిలా బీఆరెస్ ముఖ్య నేతలను కలిసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో అరూరి బీజేపీలో చేరి ఎంపీగా పోటీ చేసేందుకు అంతర్గతంగా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. బీజేపీలో చేరికకు లైన్ క్లియర్ చేసుకున్న తర్వాత ఆయన అమిత్ షాను కలిసేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. కిషన్ రెడ్డితో మంతనాలు చేశారు. ఆ తర్వాత బీజేపీకి రాజీనామా చేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అప్పటి వరకు ప్రేక్షపాత్ర వహించిన బీఆరెస్ అధిష్ఠానం రంగంలోకి దిగి మీడియా సమావేశానికి కొద్ది క్షణాల ముందు అరూరిని బలవంతంగా హైదరాబాద్ తరలించింది. ఆ ఉదంతం రాద్ధాంతంగా మారిన విషయం తెలిసిందే. అదే రోజు వరంగల్ జిల్లా ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకున్న బీఆరెస్ అధినేత అరూరితో సైతం మాట్లాడారు. అనూహ్యంగా పసునూరి, ఆరూరి, ఇతర ఆశావహులను కాదని కడియం కావ్యకు చాన్స్ ఇచ్చారు. ప్రకటించే మేరకు బాగానే అనిపించినా ఆ తర్వాత పరిణామాలు వేగంగా మారిపోయాయి. సిట్టింగ్ ఎంపీని కాదనడమే కాకుండా కనీసం తన అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోలేదంటూ కాంగ్రెస్‌లో టికెట్ వస్తుందనే ఆశతో పసునూరి వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. బీఆరెస్ టికెట్ తిరస్కరిస్తున్నట్లు ప్రకటించిన అరూరి రమేశ్ రెండు రోజుల్లోనే బీజేపీలో చేరిపోయారు. మరో రెండు రోజుల్లోనే బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ క్రమంలో ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన కడియం కావ్య తాను పోటీ నుంచి విరమించుకున్నట్లు సంచలనానికి తెరతీశారు. పైగా లేఖ పేరుతో బీఆరెస్‌పై తీవ్ర ఆరోపణలు సంధించారు. రెండు రోజుల్లోనే కావ్య తన తండ్రి కడియంతో కలిసి కాంగ్రెస్‌లో చేరిపోయి షాకిచ్చారు. దీంతో బీఆరెస్ అభ్యర్థి ఎంపిక మొదటికొచ్చింది.

బీఆరెస్ అధిష్ఠానానికి అగ్నిపరీక్ష మారిన పరిస్థితుల్లో బీఆరెస్ అధిష్ఠానానికి వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపిక కత్తిమీద సాముగా మారింది. నిన్నటి వరకు అధినేత కేసీఆర్ ఎవరి పేరు చెబితే వారే అభ్యర్థి అన్నట్లుగా పార్టీలో పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితులు తిరగబడ్డాయి. అభ్యర్థులు అనుకున్న నేతలు పసునూరి, అరూరి, కడియం కుటుంబం పార్టీ మార్చేశారు. దీంతో కొత్త చిక్కులు వచ్చిపడ్డాయి. ఇప్పుడు అధిష్ఠానం నిర్ణయించే అభ్యర్థి అందరికీ ఆమోదం కాకుంటే ఆశావహులు నిరాశకు గురయ్యే అవకాశం ఉంది. భిన్నాభిప్రాయాన్ని, వ్యతిరేకతను బహిరంగంగానే వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంపీ అభ్యర్థిగా నలుగురైదుగురు పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీని వీడిన డాక్టర్ రాజయ్య, తెలంగాణ ఉద్యమకారుడు కేయూ జేఏసీ నేత జోరిక రమేష్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్నలు టికెట్ కోరుతున్నారు. వీరిద్దరికీ తోడు తాజాగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య పెద్ది స్వప్న పేరు తెరపైకి వచ్చింది. ఉద్యమనాయకురాలిగా, ప్రస్తుతం వరంగల్ జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న స్వప్నకు విద్యావంతురాలిగా పేరున్నది. కడియం కావ్య పార్టీకి షాకిచ్చినందున ఆ స్థానంలో స్వప్న పేరును పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. స్వప్న మానుకోట ఎంపీ పరిధిలోని నేతగా ఉన్నారు. ఆమెకు అవకాశం ఇస్తారనే ప్రచారం బాగాసాగుతోంది. తెలంగాణ ఉద్యమకాలంలో విద్యార్థి నాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ అయితే అందరికీ ఆమోదయోగ్యునిగా ఉంటారనే అభిప్రాయం కూడా వినిపిస్తున్నది. ఉద్యమకారునికి టికెట్ ఇస్తే కావ్యకు, కడియం శ్రీహరికి పరోక్షంగా చెక్ పెట్టొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తిరిగి తెలంగాణ సెంటిమెంట్ ఉపయోగపడుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీరికి తోడు సిట్టింగ్ ఎమ్మెల్యేగా తనకు టికెట్ నిరాకరించారనే కోపంతో బీఆరెస్‌కు రాజీనామా చేసిన డాక్టర్ రాజయ్య పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. కడియం కుటుంబానికి వ్యతిరేకంగా రాజయ్య అయితే ఎలా ఉంటుందనే కోణంలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాజయ్య కాంగ్రెస్‌లో చేరిక ఆగిపోయినందున తిరిగి బీఆరెస్‌లో చేరడం తన రాజకీయ భవిష్యత్తు రీత్యా అసాధ్యమేమీ కాకపోవచ్చు. ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ అంగీకరిస్తుందా? లేదా? అనేదే ప్రశ్న. మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా కూడా తనదైన పద్ధతిలో టికెట్ కోసం యత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నలుగురితో పాటు బలమైన అభ్యర్థి కోసం పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం మారిన లెక్కల ప్రకారం కడియం శ్రీహరితో కలిపితే వరంగల్ ఎంపీ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండటం ఆ పార్టీకి సానుకూల అంశంగా భావిస్తున్నారు. అయితే ఈ సెగ్మెంట్లలో బీఆరెస్ బలం కూడా అంత తక్కువేమీ కాదనే విషయం గమనార్హం.

# వరంగల్ స్థానంపై సీఎం నజర్

రమేశ్ బరిలో ఉంటున్నందున బీఆర్ఎస్ పై ఏ మేరకు ప్రభావం పడుతోందనే చర్చ సాగినట్టు సమాచారం. బీఆర్ఎస్ అభ్యర్థిని ఇంకా ఎంపిక చేయనందున ఎవరి వైపు ఆ పార్టీ అధిష్ఠానం మొగ్గుచూపే అవకాశం ఉందనే అంశాలు ఆరా తీశారని సమాచారం. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె డాక్టర్ కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కాంగ్రెస్‌లో, అటు బీఆర్ఎస్ నెలకొన్న తాజా పరిస్థితిని ఆరా తీశారని తెలిసింది.

కడియం కావ్యను అభ్యర్థిగా నిర్ణయించాల్సిన పరిస్థితులను ఒక మేరకు వివరించి, పార్టీ, ప్రభుత్వ ప్రయోజనాల కోసమే ఈ చర్య తీసుకున్నట్లు నేతలకు వివరించారని సమాచారం. కొన్నేళ్ళుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రమించి, టికెట్ ఆశించిన దొమ్మాటి సాంబయ్య లాంటి వాళ్ళను నచ్చచెప్పినట్లు చెబుతున్నారు. పార్టీ సముచిత స్థానం ఇస్తుందని సీఎం హామీ ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ ఎంపీ సీట్లు గెలుచుకోవాల్సిన అవసరం ఉందని, రాహుల్‌ను ప్రధాని చేయాలనే పట్టుదలతో పనిచేయాలని సూచించారు. విభేదాలకు, అసంతృప్తులకు, అసమ్మతికి తావివ్వకుండా ఫలితాలు వచ్చే వరకు కలిసికట్టుగా శ్రమించాలని సూచించినట్టుగా చెబుతున్నారు. వరంగల్ ఎంపీ సీటులో ఏకపక్షంగా విజయం సాధిస్తామని, ఈ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానల్లో మన ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నందున విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో గెలుపు మనదేనని అలక్ష్యం చేయకూడదని, కలిసికట్టుగా పనిచేయాలని సూచించినట్లుగా సమాచారం. ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీలోని ముఖ్యనాయకులు, ఎంపీ టికెట్ ఆశించి భంగపడినవారిలో ఎలాంటి అభిప్రాయాలున్నప్పటికీ వాటిని పక్కకుపెట్టి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఎంపీ అభ్యర్థి కావ్యను గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చేపట్టనున్న కార్యాచరణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులకు బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్, వరంగల్ వెస్ట్, పాలకుర్తి, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్వినిరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజుతోపాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్, బొడ్డు సునీత, వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ నమ్మిండ్ల శ్రీనివాస్, డాక్టర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలు.. ఓటింగ్‌శాతం పెంచేందుకు ఈసీ సోషల్ మీడియా క్యాంపెయిన్..!




**అక్షర విజేత న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్య పండుగ యావత్ దేశం సిద్ధమవుతున్నది. మరో వైపు రాజకీయ పార్టీలో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. అదే సమయంలో ఓటింగ్ శాతాన్ని పెంపుపై దృష్టి సారిస్తున్నది. ఇందుకోసం ఎన్నికల సంఘం సోషల్ మీడియాలో విభిన్నంగా ప్రచారం చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి యువ, పట్టణ ఓటర్లను ప్రోత్సహించేందుకు 'ఆప్ ఏక్ హై' క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టింది.

సార్వత్రిక ఎన్నికలు ఏడు విడతల్లో జరుగున్న విషయం తెలిసిందే. తొలి విడత ఈ నెల 19న మొదలుకానుండగా.. చివరి దశ పోలింగ్ జూన్ 1న ఉంటుంది. ఎన్నికల ఫలితాలను జూన్ 4న ప్రకటించనున్నది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం యువ ఓటర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నది. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రావాలని పిలుపునిచ్చింది. 'ఆప్ ఏక్ హై' క్యాంపెయిన్‌లో భాగంగా ఓటింగ్ యంత్రాంగంతో సహా ఎన్నికల ప్రక్రియ ప్రాధాన్యాన్ని వివరించే ప్రయత్నం చేసింది.

అదే సమయంలో సామాజిక మాధ్యామాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకుండా నిరోధించేందుకు ఎన్నికల సంఘం 'వెరిఫై బిఫోర్ యు యాంప్లిఫై' కార్యక్రమానికి సైతం శ్రీకారం చుట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడమే ఈ ప్రచారం లక్ష్యమని చీఫ్ సెలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సమాచారాన్ని పంచుకునే ముందు ఖచ్చితత్వం, ప్రామాణికతను ధ్రువీకరించేందుకు ఓటర్లను శక్తివంతం చేయడం.. తద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తిని తగ్గించడం.. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడడం తమ లక్ష్యమని ఎన్నికల సంఘం పేర్కొంది.

# ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోతే తప్పుకోండి

**- రాహుల్‌కు ప్రశాంత్ కిషోర్ సూచన**



**అక్షర విజేత న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన ఫలితాలు రాకపోతే రాహుల్ గాంధీ వెనక్కి తగ్గే ఆలోచన చేయాలని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సూచించారు. ఆదివారం పీటీఐతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆచరణాత్మక ప్రయోజనాల కోసం పార్టీని నడుపుతున్నారని తెలిపారు. అయితే గత పదేళ్లలో కాంగ్రెస్‌కు విజయం అందించలేకపోయినప్పటికీ పక్కకు తప్పుకోవడం లేదా పార్టీ బాధ్యతలను పూర్తిగా మరొకరికి అప్పగించలేదని విమర్శించారు. కాగా, తన అభిప్రాయం ప్రకారం ఇది కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. 'మీరు గత 10 సంవత్సరాలుగా విజయం సాధించకుండా అదే పని చేస్తున్నప్పుడు, విరామం తీసుకోవడం వల్ల నష్టమేమీ లేదు. ఐదేళ్ల పాటు మరొకరిని మీరు అనుమతించాలి. ఈ పని మీ అమ్మ చేసింది' అని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యానంతరం రాజకీయాలకు దూరంగా ఉండాలని సోనియా గాంధీ నిర్ణయించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. దీంతో 1991లో పీవీ నరసింహారావు ప్రధాని బాధ్యతలు చేపట్టారని అన్నారు.

మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచి నాయకుల ముఖ్య లక్షణం ఏమిటంటే, వారిలో ఏం లోపం ఉందో అన్నది వారికి తెలుసని, ఆ లోటును భర్తీ చేయడానికి వారు చురుకుగా వ్యవహరిస్తారని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'కానీ తనకు అన్నీ తెలుసని రాహుల్ గాంధీకి అనిపిస్తుంది. సహాయ అవసరాన్ని మీరు గుర్తించకపోతే ఎవరూ మీకు సహాయం చేయలేరు. తాను అనుకున్నది అమలు చేయగల వ్యక్తి తనకు అవసరమని ఆయన నమ్ముతాడు. అయితే అది సాధ్యం కాదు' అని అన్నారు.

కాగా, కాంగ్రెస్ పార్టీ పతనం అంచునకు చేరిందన్న వాదనను ప్రశాంత్ కిషోర్ ఖండించారు. కాంగ్రెస్‌ను కేవలం పార్టీగా చూడకూడదని అన్నారు. 'దేశంలో దాని ప్రాతినిధ్యాన్ని ఎప్పటికీ ముగించలేం. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ తన చరిత్రలో అనేకసార్లు అభివృద్ధి చెందింది, పునర్జన్మ పొందింది' అని అన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీ తన పనితీరులో, నిర్మాణాత్మక లోపాలతో బాధపడుతోందని తెలిపారు. వాటిని పరిష్కరించడం ఆ పార్టీ విజయానికి చాలా అవసరమని స్పష్టం చేశారు.

# వాతావరణశాఖ చల్లటి కబురు.. రానున్న మూడు రోజుల్లో వర్షాలు

**అక్షర విజేత ఆదిలాబాద్:** భానుడి భగభగలతో అల్లాడి పోతున్న ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. ఆదివారం తెల్లవారుజామున జిల్లాలో పలుచోట్ల ఓ మోస్తరుగా చిరుజల్లులు కురిశాయి. ఇన్ని రోజులు ఎండ తీవ్రతో ఇబ్బందులు పడ్డ ప్రజలు చిరు జల్లులతో ఊపిరి పీల్చుకున్నారు. ఇదే కాకుండా మండుటెండలతో అల్లతల్లడమైపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి ముచ్చట చెప్పింది. ఆదివారం నుంచి మూడు రోజులపాటు తెలంగాణలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయని వెల్లడించింది. సోమవారం ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాలలో వానలు పడతాయని ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. వివిధ జిల్లాల్లో మూడు రోజులపాటు వర్షాలు కురిసినా.. హైదరాబాద్‌లో మాత్రం కురిసే అవకాశం లేదని స్పష్టంచేసింది. 7, 8 తేదీల్లో తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు ఐఎండీ తెలిపింది.



## గడ్డం వెంకట్ స్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జడ్పీటీసి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి



**అక్షరవిజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో గడ్డం వెంకటస్వామి బిపి షుగర్ వల్ల తెల్లవారుజామున 5:00 గంటల సమయంలో మృతి చెందడం జరిగింది. ముంత బాలస్వామి కూడ నిన్న రాత్రి 11 గంటల సమయంలో కర్నూల్ హాస్పిటల్లో అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ రాత్రి తుదిశ్వాస విడవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న చిన్నంబావి మండల జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి రెండు కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి భౌతిక దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. జడ్పిటిసి గారి వెంట సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేకర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, మాజీ వార్డ్ నెంబర్ తగరం నరసింహ, వడ్డెమన్ రామకృష్ణుడు, కృష్ణ, గోపాల్, గోపాల కృష్ణ, ఉదయ్ తదితరులు ఉన్నారు.

## ప్రయాణికుల నుంచి అధిక బస్ చార్జీలు వసూలు చేస్తున్న ఆసిఫాబాద్ ఆర్టీసీ డిఎం విశ్వనాథ్ పై చర్యలు తీసుకోవాలి

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్**






**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :** ఆసిఫాబాద్ డిపోలో పల్లె వెలుగు బస్సులను ఉపయోగిస్తూ ఎక్స్ప్రెస్ బస్ చార్జీలు వసూలు చేస్తున్న ఆర్టీసీ డిఎం విశ్వనాథ్ గారిపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నిన్న రాత్రి తేదీ 06.04.2024 రోజున గోలేటి నుంచి బెల్లంపల్లి వరకు భాగ్యనగర్ లింక్ బస్ పల్లెవెలుగు టీఎస్ 0023 రూ. 30/- చార్జీ ఉంటే రూ. 50/-టికెట్ తిసుకున్నారని అన్నారు, అత్యధికంగా బస్ చార్జీలు వసూలు చేస్తున్ డిఎం పై చర్యలు తీసుకోవాలని ఎండి సజ్జనారుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గతంలో కూడా విశ్వనాథ్ ఆసిఫాబాద్ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ గా ఇక్కడ విధులు నిర్వహించినప్పుడు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని కార్మికులకు వేధింపులకు గురి చేసారని అన్నారు .

## పార్లమెంటు స్థానాల్లో మాలలకు అన్యాయం చేసిన బిజెపి



**అక్షర విజేత సిద్దిపేట :** ఆదివారం రోజున మాల మహానాడు ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బిజెపికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించడం జరిగింది మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దళితరత్న జంజీరపు ఎల్లేష్ మాట్లాడుతూ తెలంగాణలో 3 ఎస్సీ రిజర్వు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి పార్టీ ఒక్క స్థానాన్ని కూడా మాలలకు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో బిజెపి ఓటమి దిశగా మాల మహానాడు పనిచేస్తుందని %బాజ% జనాభాలో 50% ఉన్నటువంటి మాలల సత్తా చూపిస్తామని అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఓటమి చెందడం ఖాయమని ఎందుకనగా ఆయన మాలలకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల విజయ్, పట్టణ అధ్యక్షుడు ముక్క బాబు, యూత్ అధ్యక్షులు బొమ్మల అజయ్, కొండపాక మండల అధ్యక్షులు అమ్ముల నర్సింలు, జిల్లా మాజీ కార్యదర్శి ఎం ఎల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబు మరియు సందీప్ తదితరులు పాల్గొన్నారు .

# బిటి రణధీవే స్ఫూర్తితో కార్మిక వర్గ ఐక్య పోరాటాలు

**-సీఐటీయూ**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి :** సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బిటి రణ దివే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి వివి నర్సింహ పిలుపునిచ్చారు బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ పితామహుడు బిటి రణదివే కార్మికులను సంఘటిత పరిచి వారి హక్కుల కోసం పోరాటాలు చేశారని అన్నారు సంఘాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంఘటిత పోరాటాల ద్వారా సమస్యల పరిష్కారం అవుతాయని కార్మిక వర్గాన్ని ఏకతాటి పైకి తెచ్చిన మహనీయుడని కొనియాడారు, టెక్స్ టైల్, రైల్వే, ఫ్యాక్టరీలు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులను సంఘటితపరిచి కనీస వేతనాల, పని గంటల కోసం పోరాడారని అన్నారు పని ప్రదేశాలలో కార్మికులకు కల్పించవలసిన కనీస సౌకర్యాల గురించి యజమానుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఒత్తిడి తెచ్చి చివరి వరకు కార్మికుల పక్షపాతిగా ఉన్నారన్నారు విస్తృతమైన కార్మికవర్గ ఉద్యమాలు నడుస్తున్న సందర్భంగా యాజమాన్యాలు, పెట్టుబడిదారులు కార్మికుల మధ్య పెట్టే చిచ్చును కార్మిక లోకానికి తెలియజేసి వారి ఐక్యత కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు కార్మికులు ఎవరైనా సరే సంఘంలో ఉండి తమ హక్కుల కోసం, కష్టానికి తగిన ప్రతిఫలం కోసం, సంపద లో న్యాయబద్ధమైన వాటా కోసం ఎటువంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని లక్ష్యసాధన వైపు నడిపించే వారని అన్నారు కార్మిక వర్గం ఐక్యంగా ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకోగలరని, అందుకే పెట్టబడుదారులు కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉండనీయకుండా వారి మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు నాడు బిటి రణదీవే ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని చేసిన పోరాటాలు త్యాగాల పలితంగా కనీస వేతనాలు పనిగంటలు వంటి అనేక విజయాలను సాధించారని అన్నారు కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు ఈ నియంతృత్వ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి బిటి రణదివే స్ఫూర్తితో తమ హక్కుల కోసం ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, వెంకటన్న, రేణుక, మహేశ్వరమ్మ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కొందరు కావాలనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను జెటిలం చేస్తున్నారు

**- కటకం మృత్యుంజయం**



**అక్షరవిజేత, సిరిసిల్ల బ్యూరో :** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం పాత్రికేయు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అంతా జేటిలమైన సమస్య కాదని ఈ సమస్య ను కొంతమంది జేటిలం చేశారు. యజమానులను పరిశ్రమలను ప్రారంభించాలని ఎన్నో సార్లు విన్నవించాను కార్మికుల కు పని కలిపించండి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు ఖచ్చితంగా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను జటిలం చేసేందుకు కొంత మంది యజమానులు, అసములతో పాటు కార్మికులను ఉసిగోలిపి సమ్మెకు దారి తీశారు. కేసీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నడాని ఏ ఒక్కనడైనా ధర్నాలో పాల్గొన్నవా అలాంటి నీవు ఇప్పుడు ధర్నాలు చేయండి అనడం విడ్డూరంగా ఉంది కేసీఆర్, ఇక్కడి పరిశ్రమ కు ఇవ్వవల్సిన దాదాపు 300 కోట్ల రూపాయలు ఎందుకు పెండింగ్ పెట్టవో కేటీర్ సమాధానం చెప్పాలి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకో కేసీఆర్, లేకపోతే ప్రజల చేత చీత్కారం తప్పదు ఎం పి గా రెండు సార్లు, ముఖ్యమంత్రి గా పది సంవత్సరాలు ఉండి ఇక్కడి కార్మికులకు చేసింది ఏమిటో చెప్పాలన్నారు. బతుకమ్మ చీరల కోసం కొంతమంది ఏజెంట్ల ను పెట్టి కోట్ల రూపాయలు దండు కున్నారు. బతుకమ్మ చీరల స్కీం కార్మికుల కోసం నిరుపేదల కోసం కాదని కేసీఆర్ జేబులు నింపు కోవాడానికే. బతుకమ్మ చీరలలో అధికారుల నుండి మొదలుకొని కె టీ ఆర్ వరకు అవినీతికి పాల్పడ్డారాని దీనిపై త్వరలో విచారణ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి సాధించిన కార్మికులకు సొంత ఇల్లు అమలు చేయాలి

**-కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం.22 ప్రకారం వేతనాలు ఇవ్వాలి**

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**




**అక్షర విజేత ఆదిలాబాద్ ప్రతినిధి :** ఆదివారం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హైదరాబాద్లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లోజరిగింది, ఈ సందర్భంగా కొమురం భీం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం బొగ్గు ఉత్పత్తిలో ముందుకు పోతున్న సింగరేణి యాజమాన్యం ఈ సంవత్సరం 70.02 మిలియన్ టన్నులు సాధనకు కృషి చేసిన కార్మికులకు, అధికారులకు మరియు కాంట్రాక్టు కార్మికులందరికీ ఏఐటీయూసీ తరపున అభినందనలు తెలియజేస్తున్నాము. గతంలో ఉత్పత్తి మాసాలలో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతిని ప్రకటించే యాజమాన్యం కోవిడ్ సమయం నుండి ప్రోత్సాహక బహుమతులను మరిచిపోయింది, కార్మికులు ఎక్కడ కూడా నిరాశకు గురికాకుండా లక్ష్య చేదనలో కార్మికులందరూ సమిష్టిగా కష్టపడుతూ సింగరేణి సంస్థను ముందుకు తీసుకు వెళ్తున్నారు అందువలన యాజమాన్యం ఈ యొక్క లక్ష్య సాధనకు తీపి గుర్తుగా కార్మికులందరికీ సొంత ఇల్లు అమలు చేసి 250 గజాల స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి 30 లక్షల వడ్డీ లేని రుణం చెల్లించి, బహుమతిగా ఇవ్వాలని ఏఐటీయూసీ తరఫున యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం. 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు . కార్మికుల పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్ స్కూల్స్ ప్రారంభించాలని ఏఐటీయూసీ డిమాండ్ మేరకు సింగరేణి యాజమాన్యం సీబీఎస్ఈ స్కూల్స్ ప్రారంభించడానికి సర్కులర్ ద్వారా కార్మికుల అభిప్రాయాలను కోరడం అభినందనీయమని, కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో యువ కార్మికుల సంఖ్య పెరుగుతున్నందున తక్షణమే ఈ సంవత్సరం నుంచే వారి పిల్లల చదువుల కోసం ఇప్పుడున్న సింగరేణి పాఠశాలలను ఆధునికరించి సిబిఎస్ఈ స్కూల్స్ ప్రారంభించాలని కోరుతున్నాం సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వాటర్లను కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్ కార్మికులకు ఇవ్వాలని అన్నారు . పూర్తిస్థాయిలో సింగరేణి హాస్పిటల్స్ ఆధునికరించి స్పెషలిస్టు డాక్టర్లను నియమించాలని నాణ్యమైన మందులు వ్యాధి నిర్ధారణ చేసె అధునాతనమైన మిషనర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, సింగరేణిలో లాభాలను వెంటనే ప్రకటించి 40% వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే సింగరేణిలో గుర్తింపు పత్రాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు

# చంద్రాయన్ పల్లి గ్రామంలో ఘనంగా వనమహోత్సవం

**అక్షరవిజేత, చారకొండ:** చంద్రాయన్ పల్లి గ్రామం తో పాటు చంద్రయన్ పల్లి కాలనీ లో ఆదివారం ప్రజలు కుటుంబ సమేతంగా ఘనంగా వనమహోత్సవం జరుపుకున్నారు. గ్రామంలోని ప్రజలు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి, గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో చల్లగా ఉండాలని, పాడిపంటలు, పశువులు చల్లగా ఉండాలని, గ్రామాలలో అంటూ వ్యాధులు రాకుండా మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రజలు తమ తమ పంట పొలాలలోని చెట్ల కిందికి, కొందరు ప్రజలు ఆడపడుచులు అక్క తమ్ముళ్లతో చెట్ల కిందికి వనమహోత్సవం వెళ్లి అక్కడ కుటుంబ సమేతంగా అందరూ కలిసి సంపక్తి భోజనం చేసి ఆ తర్వాత చెట్ల



కింద ఆటపాటలతో కను విందుగా సంబురాలతో మునిగితేలారు ప్రజలు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పెద్దలు, ఆడపడుచులు యువతీ యువకులు అందరూ పాల్గొన్నారు.

## తరాబీ మౌలి సాబ్, ముజీద్ మౌలి సాబ్ లకు ఘనసన్మానం



**అక్షర విజేత తల్లాడ:** ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ పర్వదినం నేపథ్యంలో శనివారం రాత్రి తల్లాడ పట్టణంలో ముస్లిం సోదరులు పవిత్రదినం (జాగర) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సదర్ షేక్. మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తరాబి మౌలి సాబ్, ముజిద్ మౌలిసాబ్ లకు ఘన సన్మానం నిర్వహించారు. తొలుత ముస్లిం సోదరులందరూ ఐక్యతగా ఉండి జాగారం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరాబీలు ప్రత్యేక పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిజాం, యాకూబ్, లాల్మియా, బడేమియా, కాజా, మున్నా, నాగుల్ మీరా, పాషా, అజిత్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, ముస్లిం మత పెద్దలు అక్బర్, జానీ, సలీం, మున్నా, అన్వర్ నాగుల్ మీరా, బాజీ, సైదా, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

**-ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి**

**-చిటికెల లింగ రాజు**




**అక్షర విజేత మునగాల :** మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన చిటికెల మల్లమ్మ జ్ఞాపకార్థం కుమారుడు లింగరాజు మునగాల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మల్లమ్మ మూడో వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని మరియు ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుమారుడు లింగరాజు తెలిపారు... అనంతరం లింగ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పేద ప్రజలకు సహాయం చేయాలని సూచించారు

## భూదాన్ భూమిలో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

**-అక్రమంగా షెడ్ల నిర్మాణం**

**-లక్షలో వసులు**

**-పట్టించుకోని అధికారులు నిద్రమత్తులో యంత్రంగం**



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :** మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం గాగిల్లాపూర్ లోని పలు సర్వే నెంబర్లలో 142,143,147,148,150,151,152 వంద ఎకరాలో భూదాన్ భూములు ఉన్నాయి.. దుండిగల్ మండల రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ శనివారం నిర్వహించిన సర్వే వివాదాస్పదంగా మారింది, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హడావిడి సెర్వే నిర్వహించడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు, కోర్టు పరిధిలో ఉన్న స్థలం విమర్శలు గుప్పుమాంటున్నాయి. సెర్వే నిర్వహిస్తుండగా బాధితులు బానోత్ రవి, బానోత్ ఫకీరా ఉష శ్రీ ఆందోళనకు దిగారు. ఈ మధ్య కాలం లో ఈ భూములకు ధరలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను ఈ భూదాన్ భూములపై పడింది. ఎలాగైన ఈ భూములను కైవసం చేసుకోవాలని ప్రయత్నం చేస్తుంటే..మరో వైపు ఇప్పటికే స్థానికంగా ఉన్న చోట మోట రాజకీయ నాయకులు అధికారులకు లంచాల ఆశ చూపి అక్రమంగా షెడ్లు నిర్మించారు.. వాటిని వ్యాపార, వాణిజ్య సముదాయలుగా మార్చి లక్షల్లో అద్దె వసూలు చేస్తున్నారు..ఈ సముదాయలకు మున్సిపల్ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకున్న విద్యుత్ శాఖ అధికారులు మీటర్ లు కూడా జారి చేస్తున్నారు.. ఈ వ్యవహారం పై స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్ అగ్రహ్మం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న రెవిన్యూ అధికారులు కానీ, మునిపాలిటీ అధికారులు కానీ పట్టించు కోకపోవడం లక్షలో టాక్స్ రూపంలో దుండిగల్ మున్సిపల్ రావాల్సిన ఆదాయనికి గండి పడుతుందని అవేదన వ్యక్తం చేశారు..ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోని ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు

అక్షర విజేత
సోమవారం, ఏప్రిల్ 08, 2024

## ఆర్థిక సహాయం అందజేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత మందమర్రి :**
పట్టణంలోని రెండవ జోన్ కు చెందిన ఒజ్జ శ్యామ్ భూమిక దంపతులు ఇటీవల అకాల మరణం చెందగా వారిద్దరి పిల్లలు అనాధలుగా మారారు ఈ విషయం తెలుసుకున్న మందమర్రి స్థానిక మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం 15 వేల రూపాయలను శ్యాం కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ఆర్థిక సాయం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ఆదివారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు శ్రీ సత్యసాయి సేవాసమితి వికారాబాద్ లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గాని ఎన్టీఆర్ చౌరస్తాలో తాండూర్ రోడ్ లో చలివేంద్రం మిషన్ హాస్పిటల్ డాక్టర్ జయంతిక జ్ఞాని, డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ప్రారంభించడం జరిగింది. డివైసి బసవేశ్వర్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలు ప్రజలకు అవసరమయ్యే అనేక రకాల సేవా కార్యక్రమాలను నిరంతరం చేపడుతూనే ఉంటాయన్నారు. అలాగే వేసవికాలం ముగిసేంతవరకు ప్రయాణికులకు ప్రతిరోజు చల్లని మినరల్ వాటర్ అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, జిల్లా డివైసి బసవేశ్వర్, వేణుగోపాల్,సత్యం,లక్ష్మణ్, భీమ్ రెడ్డి,సుధీర్,కిషోర్,భాను సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## విహెచ్ పి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ జయంతి శోభాయాత్ర విస్తృత స్థాయి కార్యకర్తల యోజన బైటక్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశం నిజామాబాద్ నగరంలోని బస్వాగర్డెన్ లో వక్త నిమ్మల ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు యెండల సాయి బాబా, ,భజరంగ్ దల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంజన్న సేవలో జడ్జి పావని



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :**
మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆదివారం కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి జి.పావని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేద పండితులు ఆమెకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు

## అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడుని పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత పటాన్చెరు :**
అమీన్ పూర్ మున్సిపాలిటీ అమీన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌస్ గారు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటానని చెప్పిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు.

## పుట్ట మధు రాజకీయ జీవితం కాంగ్రెస్ పెట్టిన బిక్షే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్




**అక్షరవిజేత మంథని :**
ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పుట్ట మధు అనే వ్యక్తి కి రాజకీయ జీవితం కాంగ్రెస్ పెట్టిన బిక్షే అని అన్నారు అధికారంలో ఉన్నప్పుడు దోపిడీ,హత్య రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు కాంగ్రెస్ పార్టీ లేకపోతే పుట్ట మధు అనే వ్యక్తి ఎవరో కూడా ఎవరికి తెలియకపోవన్నారు తనకు తాను ఏదో గొప్ప నాయకునిగా ఊహించు కోవడం తగదన్నారు. రైతులకు ఎలా సాగు నీరు ఇవ్వాలో తమ నాయకునికి పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు ఈ ప్రాంతంలో నీళ్ల వల్ల పంటలు మునిగితే ఎందుకు స్పందించలేదన్నారు తాము సమన్వయం పాటిస్తున్నామని ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదన్నారు తమపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు మరోసారి ఇలాంటి చవకబారు ఆరోపణలు చేస్తే తగిన స్థాయి లో బుద్ధి చెప్తామన్నారు అధికారంలో ఉన్నప్పుడు రైతులు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఇక్కడి రైతుల భూములను లాక్కొని నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే పుట్ట మధు ఎందుకు అడ్డుకోలేక పోయారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాట్లాడే హక్కు ఎవరికీ లేదన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పోలు శివ, నాయకులు పెంటరీ రాజు,శ్రీరాంబాట్ల శ్రీనివాస్, మల్హర్ మండల ఎం పి పి చింతలపల్లి మల్హర్ రావ్, పెరవేన లింగయ్య, మంథని సత్యం, పోలు శివ, ఎరుకల ప్రవీణ్,గోటికార్ కిషన్ జి, ఐలి శ్రీనివాస్, గుండా పాపారావు, రమేష్, లైశెట్టి రాజు, జగదీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓబీసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా పర్వవేన మోహన్



**అక్షరవిజేత మంథని :**
ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా పర్శవేన మోహన్ తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు ఆదివారం మంత్రి నివాసంలో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పార్టీ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్ ను నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రం మంత్రి శ్రీధర్ బాబు మోహన్ కు అందజేశారు. పార్టీకి బలోపేతానికి కృషి చేస్తానని మోహన్ తెలిపారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దిశగా కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, మండల అధ్యక్షులు, ఆయిలి ప్రసాద్ బీసీ సెల్ అధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్ యూత్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఎస్సీ డివిజన్ అధ్యక్షులు సత్యం టౌన్ అధ్యక్షులు పోల్ శివ టౌన్ అధ్యక్షులు పెంటరి రాజు ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు పర్శ వేణ మోహన్ యాదవ్ మలహర్ మండల్ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు %×.చీ.ు.ఖ.ూ% పెరవేన లింగయ్య యూత్ కార్యదర్శి ఎరుకల రమేష్ రైతు నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, గుండా పాపారావు ఎస్సీ మండల ప్రధాన కార్యదర్శి ఆకపాక సదయ్య యూత్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాదుల శ్రీకాంత్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రోడ్ల రాజేశ్వర్ ,తంగళ్ళపల్లి జగదీష్, ఎరుకల రమేష్, కొండ శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ జిల్లాల నుంచి ఎఐఎస్ఏ లో చేరిన ఎపిఎస్ యూ నాయకులు

**-ఎఐఎస్ఏ నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల నుండీ ఎపిఎస్ యూ విద్యార్థి నాయకులు అఖిల భారత విద్యార్థి సంఘం (ఎఐఎస్ఏ)లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాల శెట్టి మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్య ను కాషాయికరణకు వాడుకుంటుందని, కార్పోరేజేషన్ పేరుతో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో ఎఐఎస్ఏ విద్యార్థి సంఘం బలమైన ఉద్యమాలతో నిర్మిస్తుందని ఉద్యమ పోరాటాల నిర్వహిస్తుందని అదే స్ఫూర్తిగా అడుగులతో తెలంగాణ రాష్ట్రంలో సైతం ఎఐఎస్ఏ ను బలమైన రాష్ట్ర విద్యార్థి నిర్మాణ గల సంఘం రానున్న రోజుల్లో ఉద్యమాలపై సిద్ధమై ఉంటూ నిర్మాణాన్ని ప్రయత్నిస్తూ ఉద్యమాలు కొనసాగించాలని ఈ శబ్దంగా వారి విద్యార్థులకు సూచించారు.. అనంతరం నిజామబాద్ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షురాలు మేఘన, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జ్వాల, జిల్లా ఉపాధ్యక్షురాలుగా అపూర్వ, జిల్లా సహాయ కార్యదర్శిగా హర్షిత, జిల్లా కోశాధికారిగా తనుశ్రీ, జిల్లా కమిటీ సభ్యులుగా, నరేష్, నవీన్ శ్రీనివాస్, సుమన్, శ్రీవల్లి తదితరులతో కూడిన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అనంతరం నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేఘన జ్వాలా మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం విద్యార్థి ఉద్యమాల ను నిర్వహిస్తూ %ూ×ూూ% విద్యార్థి సంఘాన్ని బలమైన విద్యార్థి సంఘంగా నిలుపుతామని వారు పేర్కొన్నరు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు ప్రశాంత్, నరసింహులు, నాగరాజు , అంజలి రేవతి ,మౌనిక, నరేష్ ,సురేష్ రాష్ట్ర నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగూర్ల వెంకటేశ్వర్ల మీద అబండాలు వేయడం సమంజసం కాదు

**-నాగూర్లపై ఆరోపణలు నిరాధారం**
**-చిట్ ఫండ్ కంపెనీ తో నాగుర్లకు సంబంధం లేదు**
**-బాపురావును పరామర్శించిన ఆరే సంక్షేమ సంఘ నాయకులు**



**అక్షర విజేత /పరకాల ప్రతినిధి :**
సమాజంలో మంచి పేరున్న నాగూర్ల వెంకటేశ్వర్లు పై సోమనాథ్ చిట్ ఫండ్ యజమాని బాపూరావు అబాండాలు వేయడం సమంజసం కాదని ఆరే సంక్షేమ సంఘ నాయకులు చెట్టుపల్లి శివాజీ అన్నారు. ఆదివారం ఆరే సంక్షేమ సంఘం, ఉద్యమకారుల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఉద్యమకారులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మోర్తాల చందర్రావు మాట్లాడుతూ సోమనాథ్ చిట్ ఫండ్ యజమాని బాపూరావు ఆత్మహత్య ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయనను మా ఆరే సంక్షేమ సంఘం తరపున పరామర్శించడం జరిగిందని తెలిపారు. నిజా నిజాలు తెలుసుకొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే పెద్ద మనుషుల ద్వారా పరిష్కరించుకోవాలి కానీ ఆత్మహత్య ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. ఈరోజు కుటుంబ సభ్యుల ద్వారా తెల్సిన సమాచారం ఏమంటే సోషల్ మీడియాలో బాపూరావు పెట్టిన వీడియోలన్నీ పాతవి అని, వాటిని ఇప్పుడు సందర్భానుసారం వాడుకొని సానుభూతి పొందేందుకు ప్రయత్నించారని అన్నారు. చిట్ ఫండ్ నుండి నాగూర్ల వెంకటేశ్వర్లు బయటకు వచ్చినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. బాపురావు ఆర్థికంగా దెబ్బతింటే ఆయన తన భార్యతో నాగూర్ల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి బ్రతిమాలితే తనకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చాడు తప్ప వీరిద్దరి మధ్య ఎటువంటి లావాదేవీ లేవని ఏమైనా లావాదేవీలు ఉంటే బాపురావు ఖాతాదారుల మధ్య మాత్రం ఉన్నదని అన్నారు. బాపురావు 46 మంది సభ్యులకు కోటి 90 లక్షల చెల్లించాల్సి ఉంది. దానికై నాగూర్ల పెద్దమనిషిగా మాట్లాడడే తప్ప బాపూరావును బెదిరించలేదని తెలిపారు. బాపురావు జీరో పెట్టుబడితో వచ్చినట్లు నాగూర్ల వెంకటేశ్వర్ పై ఆరోపణ చేయడం తప్పు అని వెంకన్న పూర్తిగా డబ్బులు చెల్లించే కంపెనీలో భాగస్వామి అయినాడని తాను భాగస్వామ్యం విరమించుకున్నప్పుడు బాపూరావు డబ్బులు చెల్లించాడని తెలిపారు. బాపురావు ఆరోపించినట్లు ఎల్ఐసి ఆఫీస్ దగ్గర ఉన్నా ప్లాట్, గోవర్ధన్ దగ్గర నుండి 2400 గజాల భూమి, ఇంకా ఏ ఇతర ఆస్తులైన వెంకన్నకు ఇచ్చినవి కాదని అది బాపూరావు తన ఖాతాదారులకు చెల్లించేందుకు మాత్రమే వెంకన్న కు ఇచ్చాడని తెలిపారు. త్వరలో బాపూరావుతో ఇరు వర్గాల సమక్షంలో మాట్లాడి ఖాతాదారులకు న్యాయం జరిగే విధంగా చూద్దామని తెలిపారు. జెండా రాజేష్ మాట్లాడుతూ రాజకీయ ఎదుగుతున్న నాగూర్ల పై బాపూరావు అబండాలు వేయడం సరైనది కాదని, రాజకీయంగా నాగూర్ల వెంకటేశ్వర్లు ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రయత్నిస్తున్నారని గుర్తు చేశారు. నాగూర్ల వెంకటేశ్వర్లు నమ్మిన వారికి న్యాయం చేసేందుకే బాపూరావుతో మాట్లాడరే తప్ప బాపూరావుకు కూడా న్యాయం జరిగే విధంగా వెంకటేశ్వర్లు ప్రయత్నించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అరే సంక్షేమ సంఘం నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి కాంగ్రెస్

**-కాంగ్రెస్ కు లోక్ సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి**
**-బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**




**అక్షర విజేత, మోర్తాడ్ :**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని లలిత గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్గట్ల, కమ్మర్ పల్లి , మోర్తాడ్ మండలాల కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత లోక్ సభ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాజీ రెడ్డి గోవర్ధన్ విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జాతీయ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి చేయూత పథకం కింద మహిళలకు 2500 రూపాయలు, ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు, ఏడాదికి 12,000 చెల్లిస్తామని, పింఛన్లు వృద్ధులకు ,మహిళలకు,4000 వేలు, వికలాంగులకు 6000, అందిస్తామని, నిరుద్యోగ భృతి 5000 నిన్న నెల నిరుద్యోగ యువతకు అందించి ఆదుకుంటామని, అలాగే స్వయం సహాయక గ్రూపు మహిళలకు స్వయం ఉపాధి కోసం ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు అందిస్తామని చెప్పి, 200 యూనిట్ల ఉచితవిద్యుత్ అందరికీ అందిస్తామని చెప్పి, కొందరికి మాత్రమే అమలు చేసి మోసం చేశారని వారు విమర్శించారు. రైతులకు నిరంతరం సాగునీరు, నిరంతరం విద్యుత్, అందిస్తామని చెప్పి, రైతుల పొలాలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడే కాంగ్రెస్ లో లేడని వారు ఎద్దేవ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు 3 విడుదలుగా 5000 చొప్పున అందిస్తామని, రైతు బీమా సైతం అందిస్తామని రైతుల తో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు మహిళలు, యువకులు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ఉద్యమ సాధన కారులు, మాజీ ముఖ్యమంత్రి సీ.ఎం. కేసీఆర్ ఇచ్చిన హామీలనే కాకుండా, రైతులకు నిరంతరం సాగునీరు, నిరంతర ఉచిత విద్యుత్, అందించి, రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఏకైక నేత కేసిఆర్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారని బాన్సువాడ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి బాజీరెడ్డి గోవర్ధన్ కు అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు ఉన్నాయని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## పలువురుల బాధిత నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎం.పీ ధర్మపురి అరవింద్



**అక్షర విజేత మోర్తాడ్ :**
మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామానికి చెందిన గంధం చిన్నయ్య కుటుంబ సభ్యులను, మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన బిజెపి ఎంపీటీసీ ప్రశాంత్ కుమార్ అనారోగ్యానికి గురికావడంతో ఎం.పీ ధర్మపురి అరవింద్ వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం బాగు కాకపోతే హైదరాబాదులో ఉచిత వైద్యం అందిస్తానని ఎంపీ ధర్మపురి తెలిపారు. అలాగే ఇంకేంటి గ్రామంలో సీనియర్ బిజెపి నాయకులు నరసయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పల్లె గంగారెడ్డి, మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్, దొనకల్ మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, పలువురు జిల్లా, మండలాల, బిజెపి నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ అవినీతిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ తోడు దొంగలు

**-మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ నైతిక విలువలు లేని ఎంపిక**
**- కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక రాజకీయాలు**
**-వనపర్తి పట్టణ ప్రజల అసహ్యించుకుంటున్నారు**
**-బిజెపి నాయకులు డి.నారాయణ, మున్నూరు రవీందర్**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా కేంద్రంలో బిజెపి కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకై టిఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు మరియు రోడ్ల విస్తరణ పై పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ గత నాలుగు మాసాలుగా చైర్మన్, వైస్ చైర్మన్ మార్పు విషయంలో జుగుప్సాకరమైన రీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాజకీయాలను పట్టణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, బిఆర్ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ హయాంలో అవినీతి జరిగిందని పదేపదే ఆరోపణలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నిక చేయడంలో అంతర్యం ఏమిటని బీఆర్ఎస్ చేసిన అక్రమాలలో కాంగ్రెస్ పార్టీకీ కూడా భాగస్వామ్యం ఉందని దానిలో భాగంగానే ఇరు పార్టీలు కుమ్మకు రాజకీయాలు టిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యేల ఏర్పాటు చేశారని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వనపర్తి పట్టణాన్ని అభివృద్ధిలో పరిగెత్తిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మెగారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిన్నారెడ్డి వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ మూలన పడేశారని పట్టణ అభివృద్ధిని పక్కకు నెట్టేసి అధికారం కోసం ఎమ్మెల్యే వర్గం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి వర్గం ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లను, సర్పంచ్లను మరియు ఎంపీటీసీలను చేర్చుకోవడం పైన ధ్యాస పెట్టారని, కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు పార్టీ మారే చేరే స్వేచ్ఛ ఉంటుందని కానీ పార్టీ మారిన సమయంలోనే పార్టీ ద్వారా వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాలని కానీ వనపర్తి మున్సిపాలిటీలో అధికారం కోసం అనైతిక చర్యలకు పాల్పడ్డ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను అనర్హులుగా ప్రకటించి పాలక వర్గాన్ని రద్దు పరచాలని అదేవిధంగా ఇప్పటికైనా వనపర్తి రోడ్ల విస్తరణ పై దృష్టి సారించి వెంటనే పనులు ప్రారంభించాలని రోడ్ల విస్తరణ బాధితులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యకళ**



**అక్షర విజేత మహబూబ్ నగర్ బ్యూరో :** ప్లాస్టిక్ ని నిషేధించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పర్యావరణ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య కళ అన్నారు.వనపర్తి జిల్లా గ్రామ భారతి ,పాలమూరు పర్యావరణ పరిరక్షణ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా గ్రామ భారతి మల్యాల బాలస్వామి అధ్యక్షతన ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షులు సూర్య కళ, సహాయ వ్యవసాయ సంచాలకులు హుస్సేన్ బాబు, పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగం ప్రముఖ్ శ్రీనివాస్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్ స్వామి, అనూష అకాడమీ వ్యవస్థాపకురాలు అరుణ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్య కళ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని, ప్లాస్టిక్ నిషేధానికి, పెరటి తోటల పెంపకానికి, అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ,తప్పనిసరిగా ఆచరించాలని కోరారు. హుస్సేన్ బాబు మాట్లాడుతూ వాననీటి సంరక్షణ ఆవశ్యకత, సోలార్ విద్యుత్ వినియోగించుకునే విధానం నీటిని నిలువ చేసుకునే పద్ధతులు, నీటిని పొదుపుగా వాడడం,ఇంట్లో వ్యర్థ పదార్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేసుకునే విషయం గురించి కూలంకషంగా వివరించారు. పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్లాస్టిక్ నిషేధం కోసం ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలి తదితర అంశాలను ఉదాహరణగా వివరించారు. పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగం ప్రముఖ్ శ్రీనివాస్,రవి సాగర్, భాస్కర్ లు ప్రసంగించారు. సైకిల్ పై పాఠశాలకు వెళు_న్న విద్యార్థినికి, ఇంట్లో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న ప్రశాంతి, పచ్చదనం ఆవశ్యకతను వివరిస్తూ పాట పాడిన గంధం నాగరాజు, మిద్దె పై తోట ఏర్పాటు చేసుకున్న విజయ్ లకు పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త బట్టతో తయారుచేసిన సంచులను బహుకరించారు. అనంతరం పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, వాన నీటిని సంరక్షిస్తామని, భూ సుపోసన కోసం కృషి చేస్తామని కలసికట్టుగా ప్రతిజ్ఞ చేశారు.

# తెలంగాణకు నాలుగు రోజుల వర్ష సూచన!



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఐఎండి శుభవార్త చెప్పింది ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజులు వర్షాలు కురుస్తాయని పేర్కొంది ఆదిలాబాద్ కొమురం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ వికారాబాద్ జగిత్యాల కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది రేపు అదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్ మంచిర్యాల తదితర జిల్లాలకు వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది .

# ఊసరవెల్లిల రంగులు మారుస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు

**-బిఆర్ఎస్ కార్యకర్తలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి**
**-మాయమాటలు చెప్పి మోసగించిన ఏ ఒక్కరిని చట్టం వదిలిపెట్టదు**
**- బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త బట్ట నాగేంద్ర**



**అక్షర విజేత న్యూస్ నూగురు వెంకటాపురం :** వెంకటాపురం మండల పరిధిలోని వీరభద్రారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో బట్ట నాగేంద్ర మాట్లాడుతూ భద్రాచలం అసెంబ్లీ ఎలక్షన్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బిఆర్ఎస్ కార్యకర్తలు ఖండిస్తున్నాము. ఎంతగానో కష్టపడి వీరభద్రవరం గ్రామంలో మెజార్టీ ఓట్లను తెప్పించిన బిఆర్ఎస్ ప్రజలకు మరియు పార్టీ అధిష్టాన నాయకులకు తక్షణమే క్షమాపణ చెప్పి. తన పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి వారిని ప్రజలు మళ్ళీ నమ్మొద్దని డిమాండ చేస్తున్నారు .

# పద్మశాలీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

**-పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశ ప్రధాని మోదీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పద్మశాలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కండేయ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్యమంత్రి ఎందుకు కాలేదో పద్మశాలీలు ఆలోచించుకోవాలని అన్నారు. 50 ఏళ్ళు రాజకీయాల్లో ఉన్న జీవన్ రెడ్డి పద్మశాలీలను ఇంకా అభివృద్ధి చేస్తా అంటున్నారని , ఒక దఫా ఎంపీగా ఐదేళ్లు ఉన్న తాను పద్మశాలి సమాజానికి పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు 1.8 నుండి రెండు కోట్ల వరకు నిధులు మంజూరు చేశానని, గత నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో నలుగురు పద్మశాలి బంధువులకు టికెట్లు ఇచ్చి ముగ్గురిని గెలిపించుకున్నామన్నారు. అదేవిధంగా రెంజల్ లో సోదరుడు మేక సంతోష్ కు జడ్పిటిసిగా అవకాశం ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సోదరీమణి బోగ శ్రావణి ని పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇప్పించి, గట్టి పోటీ ఇచ్చేలా పోరాడి ప్రస్తుతం బలమైన రాజకీయ నాయకురాలుగా మారిందని ఆయన అన్నారు. ఇటు రాజకీయంగా, నిధుల పరంగా పద్మశాలీలకు తగు ప్రాధాన్యత ఇచ్చినామని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పద్మశాలీలకు అండగా ఉంటామన్నారు. అనంతరం పద్మశాలి జిల్లా సంఘం అధ్యక్షులు ఢీకొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుత్ప భూమేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, ఆర్గనైజింగ్ సెక్రటరి చింతల గంగాదాస్ లతో ఎంపీ అరవింద్ ప్రమాణ స్వీకారం చేయించారు.

# జలం ఉన్న జనాలకు లేవు అక్షర విజేత కథనానికి స్పందన.

**- 4.50 లక్షల నిధులతో పైప్ లైన్ పనులు ప్రారంభిస్తాం**
**- ఎంపీడీవో**





అక్షర విజేత
06 Apr 2024 - Page 3
https://epaper.aksharavijetha.com/clip/16355

జలం ఉన్న జనాలకు లేవు

అక్షర విజేత తల్లాడ: తల్లాడ మండల కేంద్రంలోని శివాలయం దగ్గర ఉన్న ఎదల చెరువులో ఉన్న బావి జలంతో నిండుగా ఉన్న జనాల అవసరాల మాత్రం తీర్చలేకపోతుంది. ప్రస్తుత భానుడి భగభగ తో అల్లాడిపోతున్న జనాలు నీళ్ల కరువుతో మరింత ఇబ్బందులు పాలవుతున్నారు. కనీస అవసరాలకు కూడా సరిపోయే అంత నీరు సరఫరా కానీ స్థితిలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లాడ మండల కేంద్రంలో ఎదుళ్ళ చెరువులో ఉన్న బావి అనేక దశాబ్దాల చరిత్ర కలిగి ఉన్నది. అనేక దశాబ్దాల నుంచి తరతరాల ప్రజల యొక్క అవసరాలు తీరుస్తూ ఎంతగానో ఉపయోగపడింది. ఎంతటి ఎండాకాల తరుణంలో కూడా నీటికి ఇబ్బంది లేకుండా ప్రజల అవసరాలు తీర్చేది.ఒకప్పుడు ఇదే నీళ్లను ప్రజలు తాగేవారు కాలక్రమేన అవి అవసరాల నిమిత్తం వాడుకునేవారు కానీ ప్రస్తుత తరుణంలో ప్రజలకు ఉపయోగపడనీ పరిస్థితి నెలకొంది. గత కొద్ది సంవత్సరాల క్రితం పంచాయతీ సిబ్బంది మోటార్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు నీరు అందించారు కానీ మోటర్ల సమస్య వల్ల గత కొద్ది సంవత్సరాలుగా దానిని అలాగే వదిలేశారు. ప్రస్తుతం ఎండాకాల తరుణంలో ప్రజలు నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బావికి మోటర్ ఏర్పాటు చేసి నీటిని ప్రజలకు అందించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

**అక్షర విజేత తల్లాడ:** తల్లాడ శివాలయం బజారులోని నీటి సమస్యపై అక్షర విజేత దినపత్రిక రాసిన కథనానికి తల్లాడ మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి స్పందించారు. శనివారం ప్రచారమైన కథనానికి సంబంధించి సమస్యను మండుటెండలో సైతం సంబంధిత అధికారులతో పర్యవేక్షించి పూర్తి వివరాలు సేకరించారు. సమస్యను పరిశీలించిన అనంతరం అధికారి మాట్లాడుతూ నీరు ఉన్న బావికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా లేదని త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలంటే లక్ష రూపాయల వరకు ఖర్చవుతుంది అని ట్రాన్సకో ఏఈ నీ సంప్రదించగా తెలిపారు. సింగల్ ఫేస్ తో మోటర్ ప్రారంభిస్తే గంటలోనే మోటర్ కాలిపోయే అవకాశం ఉందని త్వరలోనే త్రీఫేస్ ద్వారా బావికి కలెక్షన్ ఇచ్చి నీళ్లు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణం 4.50 లక్షల నిధులతో పైప్ లైన్ పనులు ప్రారంభిస్తామని ఎంపీడీవో తెలిపారు. మిషన్ భగీరథ లకు ఎయిర్ బాల్ అమర్చితే ఆ నీళ్లు కూడా వచ్చే అవకాశం ఉందని మిషన్ భగీరథ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి శాశ్వత త్రాగునీటి సమస్య లేకుండా చేయడం కోసం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, కార్యదర్శి నరేష్, ఆర్ఎన్డబ్ల్యూఎస్ ఏఈ సింధు, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు .

# ఈసి అనుమతితో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

**- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పిఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ**



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎన్నికల కమిషన్ అనుమతితో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ అనుమతితో ఉద్యోగాలకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న డీఏ లను, మెడికల్ బిల్లులు ను, చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింప చేయాలని, కేజీబీవి, మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాల న్నారు. భార్య భర్త ల పోస్టింగులపై కూడా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సుంకరి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీ ఉమామహేశ్వర గణేష్ మండలి షెడ్ ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** నగరం లలిత నగర్ ఫెజ్ 2 లో శ్రీ లలితదేవి సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర గణేష్ మండలి షెడ్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. అనంతరం ధన్ పాల్ కి కాలనీ వాసులు ఘన స్వాగతం పలికిన వారిని సన్మానించారు. కాలానివాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే విన్నవించుకోగగా ధన్ పాల్ స్పందిస్తూ గత ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన అవినీతి,నిర్లక్ష్యంతో పాలనను గాలికి వదిలి తెలంగాణను దోచుకున్నారని అన్నారు. తప్పకుండా మున్సిపల్ లో ఉన్న అన్ని సమస్యలపైన దృష్టి పెడతానని త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,భారీ మెజారిటీతో గెలిపించి అక్కున చేర్చుకున్న నగర ప్రజలకు సేవ చేసి ఋణం తీర్చుకుంటానని, ప్రజలందరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. హిందూ ధర్మాన్ని రక్షించడంలో ప్రతి హిందువు పాత్ర ఉండాలని, మన పండగలు, సంప్రదాయాలను మరవకుండా రాబోయే తరాలకు కూడా మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు చిన్నప్పటినుండే నేర్పించాలని తల్లి తండ్రులు ఆ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సన్మానించిన కమిటీకి, కాలానివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజేందర్, అధ్యక్షులు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి గిరీష్ పటేల్,కోశాధికారి రమణకుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,కార్పొరేటర్లు ఇల్లేందుల మమతా ప్రభాకర్, నాయకులు మఠం పవన్, పవన్ ముందడ, కృష్ణ, శేఖర్, దీపక్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు మంచి ఆరోగ్యాన్ని అందిస్తుంది

**- పోటీల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేసిన 'కాట శ్రీనివాస్ గౌడ్'**



**అక్షర విజేత పటాన్చెరువు :** అమీన్ పూర్ మున్సిపాలిటీ సాయి అంబికా కాలనీ లో అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ రమేష్ గారి ఆధ్వర్యంలో మార్చ్ 23వ తేదీన ప్రారంభమైన స్పార్టన్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో 12 టీములు తలపడగా ఈరోజు ఫైనల్స్ లో ఆర్ఆర్ హెూమ్స్ మరియు హ్యాపీ హెూమ్స్ టీము తలపడగా ఈ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై మ్యాచ్ ను వీక్షించి, పోటీల్లో విజయం సాధించిన విజేతలకు నగదు మరియు బహుమతులు అందజేశారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

**-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాటా శ్రీనివాస్ గౌడ్**



**అక్షరజేత పటాన్చెరు :** జిన్నారం మండలం మాదారం గ్రామంలోని సుదర్శన్ వారి బృందాలతో ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు.

# యువతలో ప్రతిభను వెలికితీయడానికే దిక్సూచి 2.0

-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త




**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**
యువత లో ప్రతిభను వెలికితీయడం కోసం వారికీ ఉపాధి అందించే లక్ష్యంతో దిక్సూచి-2.0 కార్యక్రమం ఉపయోగపడుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. ఆదివారం నగరంలోని పట్టణ వైశ్య సంఘం లో ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దిక్సూచి-2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్ వారు దిక్సూచి పేరుతో యువతకు ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్, అలాగే జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ కల్పన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు,వారి తల్లితండ్రులకు పిల్లల భవిష్యత్ పైన పై చదువుల ప్రాముఖ్యం, వేదిక్ మ్యాస్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్ కీ శుభాకాంక్షలు తెలుపుతూ వారికీ ఎల్లవేళలా అండగా ఉంటానని తన ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధన్ పాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కుక్కుట్ల నవీన్ కుమార్,డా బి సాయి కిరణ్ గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డర్, డా కాంచన్ ముప్కాల్కర్, బీజేపీ నాయకులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్, ఇల్లందుల ప్రభాకర్,మఠం పవన్,పవన్ ముందడ, మరవర్ కృష్ణ, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వం ఉండాలి, ప్రజలకు స్వేచ్ఛ ఉండాలి

-రాజ్యాంగాన్ని కాపాడే హక్కు మన అందరిదీ
-మంత్రి రాజనర్సింహ



**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో :**
రాజ్యాంగాన్ని కాపాడుకునే హక్కు మన అందరికీ ఉందని ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ వెల్లడించారు ..ఆదివారం సాయంత్రం బాన్సువాడ పట్టణంలో జరిగిన జహీరాబాద్ పార్లమెంటరీ సన్నాక సమావేశం నిర్వహించారు . ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాజనర్సింహ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిదని ,ఓటు ద్వారా ఓ మంచి నాయకుడిని ఎన్నుకునే హక్కు మన రాజ్యాంగం కల్పించిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఆంధ్రప్రదేశ్ అన్ని రంగంలో అభివృద్ధి చెందిందని మంత్రి గుర్తు చేశారు . సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్కే దక్కిందని మంత్రి సందర్భంగా వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టులు పేరుతో గతంలో పాలించిన గులాబీ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ ,మంత్రి తీవ్ర స్థాయిలో ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను కొనియాడారు,పార్లమెంట్ అభ్యర్థి సురేష్‌హౌ భారీ మెజార్టీతో గెలిపించాలి, కాంగ్రెస్ పార్టీత్యాగదారుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటూ మంత్రి రాజనర్సింహ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో బాన్సువాడ నియోజకవర్గానికి కొత్త రూపం తీసుకువస్తామని మంత్రి వెల్లడించారుబాన్సువాడ ఆస్పత్రిలో అందరికీ కావలసిన వైద్య సౌకర్యాల కోసం వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆరోగ్య వైద్య శాఖ మంత్రి రాజనర్సింహ వెల్లడించారు ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి,రాష్ట్రంలో కేంద్రంలో నీ అంత పాలనకు చరమగీతం పాడాలి. ప్రశ్నిస్తే చిరునవ్వుతో సమాధానం చెప్పండి. సమాధానం చెప్పాలి గాని ఘర్షణకు తావు ఇవ్వకూడదని మంత్రి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు తాను ఎంపిక గెలిస్తే బోధన్ బీదర్ రైల్ మార్గం ఏర్పాటు కోసం కృషి చేస్తామని జహీరాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్ వెల్లడించారు. జహీరాబాద్ పార్లమెంటరీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అండదండలతో అభివృద్ధి చేస్తానని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు మమ్మద్ అలీ షబ్బీర్ అలీ మాట్లాడుతూ. రైతులకు త్వరలో రుణమాఫీ చేస్తామని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తీర్చిస్తామని ముహమ్మద్ అలీ షబ్బీర్ అలీ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు ఆదాయంతో కెసిఆర్ కు రాష్ట్రం అప్పజెప్పితే,, ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారంటూ షబ్బీర్ అలీ కెసిఆర్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. బిఆర్ఎస్, భాజపా రెండు ఒకటేనని వారికి ఎవరికీ ఓటు వేసిన అది భాజపాకే చేరుతుందని దీనిని దృష్టి పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రావడానికి కాంగ్రెస్ ఎంపీలను భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పెంపొందించారు.. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి, న్యాయవాది వెంకట్రామిరెడ్డి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- దళారులను నమ్మి మోసపోవద్దు
- సీఈఓ లు సాయి రెడ్డి , రాములు



**కొల్చారం, అక్షర విజేత :**
కొల్చారం మండలంలోని కొంగోడు , నైన్ జలాల్పూర్ వరిగుంతం సీతారాం తండా, రంగంపేట , కిష్టాపూర్, సంగాయిపేట గ్రామాలలో వరి కొనుగులు కేంద్రాలను ప్రారంభించారు . ఈ సందర్భంగా సీఈవోలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా కనీస మద్దతు ధర రావాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు . రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కనీస మద్దతు ధరకు వరి కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తెచ్చి ఆరబోసి తాలు లేకుండా తూకం వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం ఏఈఓ సచిన్, సిసి విజయలక్ష్మి, శోభారాణి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, గ్రామసంఘం నాయకులు, వివోఏలు, సహకార సంఘం సీఈఓ లు నవీన్, సాయి రెడ్డి, రాములు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**అక్షర విజేత నిర్మల్ జిల్లా బాసర :**
బాసర మండల కేంద్రంలో ఆదివారం మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామారావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు తన ఇంటి వద్ద ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడంతో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు వచ్చి పాల్గొన్నారు. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని ఈ మాసంలో ఉపవాసం ఉండడం శ్రేష్టకరమని అందుకని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ పిఎసిఎస్ చైర్మన్ నుకం రామారావు అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొర్వ శ్యం, మల్కాన యాదవ్, మాజీ వార్డు సభ్యుడు బాబు, మాజీ ఉపసర్పంచ్ షేక్ సలాం, లాల్మియా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ఆసిఫాబాద్ అంబులెన్స్ ఈ ఏంటి ల పై చర్యలు తీసుకోవాలి

-రోగులు రోగుల కుటుంబ సభ్యుల పై గరం అవుతున్న ఈ ఎం టి లు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలంలో అంబులెన్స్ లో విధులు నిర్వహిస్తున్న ఈఎంటి లు ఇష్టారాజ్యంగా రోగులపై గరం అవుతున్నారుఇజ్ ఏదైనా సమస్యపై 108 కు ఫోన్ చేసే వారు అందుబాటు లో ఉన్న ఆసిఫాబాద్, వాంకిడి మండల అంబులెన్సులకు ఈ ఎం టి లకు లైన్ కలుపుతారు ఈఎంటి లు ఫోన్ చేసిన వారితో విచక్షణ రైతంగా మాట్లాడుతూ నిర్లక్ష్య పూర్త సమాధానాలు చెబుతూ వారిని భయపెడుతున్నరు ఇదేమని అడిగితే వారి పైన మాటలతో చేతులతో దాడికి దిగుతూ నీవు ఎవరికి చెప్పుకుంటావో. ఎవరికి ఫిర్యాదు చేస్తావో చేసుకో అంటూ తిక్క సమాధానాలు చెప్తు రోగులను మరియు రోగుల కుటుంబ సభ్యులను భయపెడుతున్నారు ఆసిఫాబాద్ అంబులెన్స్ టీఎస్ 09 యు డి1312 వాహనం లో ఈ ఎన్ టి గా విధులు నిర్వహిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము వెంటనే ఈ ఎన్ టి లకు సంబంధించిన ఈఎంఈ అధికారి మరియు డిఎంహెచ్ఓ గారు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్

# తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

-తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ గా రాఘవన్ నాయక్
-ఎన్నికల నిర్వహణ అధికారి దుద్యాల శ్రీనివాస్ ముదిరాజ్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**
తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ గా కరంతోట్ రాఘవన్ నాయక్, అధ్యక్షులుగా జి.కృష్ణ, కార్యదర్శిగా దుద్యాల గోపాలకృష్ణ ముదిరాజ్, కోశాధికారిగా దోమ రవి ముదిరాజ్. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సహాయ కార్యదర్శి డి.సుధీర్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల్ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మోట శ్రీనివాస్, కార్యదర్శి కుర్వ శ్రీవారి అభినందించారు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు జెఎల్, టిజిటి, పిజిటి సాధించిన విజయ్ కుమార్ ను జిఐఎస్ లో అత్యధిక మార్కులతో పాటు గోల్డ్ మెడల్ సాధించిన ప్రణయ్ కుమార్ ను జెఈఈలో అత్యధిక మార్కులు సాధించిన ప్రణయ్ తేజను ఘనంగా సన్మానించారు. తైక్వాండో కార్యక్రమాలకు ఆర్థిక సహకారం ఎఆర్ శ్రీనివాస్ అందజేస్తారని అతని తండ్రి ఎల్.చందర్ నాయక్ తెలిపారు.

# కంఠమహేశ్వరుని దర్శించుకున్న రెడ్యానాయక్



**అక్షర విజేత మరిపెడ :**
మరిపెడ మండలంలో రాంపురం గ్రామ శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లాగ్రంథాలయసంస్థ మాజీచైర్మన్ గుడిపుడి నవీన్ రావు, పాల్గొన్నారు గౌడ కులస్తులైన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థానం ప్రతి గ్రామంలో ఉండాలని వారు జిల్లాలో గౌడ వృత్తుల దే ప్రధమ స్థానం అని వారు సూచించారు. ఎవరు ఎటు ఉన్న గౌడ కులస్తులు ఒక కట్టుగా నిలబడే వ్యక్తిత్వం ఉన్న వాళ్ళని అన్నారు కులదేవతలు ఎన్నో సంవత్సరాల నుండి వారు పూజిస్తున్న వృత్తిపరంగా ఈరోజు వారి కళ నెరవేరిందని అన్నారు. ఈ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి అంగరంగ వైభవంగా కంఠ మహేశ్వర స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఓడిసియంయస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, భారాస జిల్లానాయకులు రామడుగు అచ్యుత్ రావు, మాజీయంపిపి గుగులోతు వెంకన్న, మాజీసర్పంచ్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవి, గందశిరి కృష్ణ తదితరులు .

# జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

-సంఘం అభివృద్ధికి పాటుపడతాను
- జిల్లా సహాయక కార్యదర్శి "చిలుక రాజేశ్వర్"



**అక్షర,విజేత నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బస్వా గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలానికి చెందిన చిలుక రాజేశ్వర్ నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం సహాయక కార్యదర్శిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చిలుక రాజేశ్వర్ మాట్లాడుతూ.తనపై ఎంతో నమ్మకంతో జిల్లా సహాయక కార్యదర్శి పదవి కట్టబెట్టినందుకు తాను ఎల్లప్పుడూ పద్మశాలి కుల బంధువులకు రుణపడి ఉంటానని ఎల్లవేళల తాను సంఘం అభివృద్ధికి తోడుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాము నారాయణ, అధ్యక్షులు జక్కుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కేదారి నారాయణ,కోశాధికారి డాక్టర్.ఆనంద్, ఉపాధ్యక్షులు దువ్వ భూమేశ్వర్, ఉప కార్యదర్శి ఇంజాపురం మహేందర్,హౌ కార్యవర్గ సభ్యులు లోకం విష్ణుదాస్ చాట్ల స్వామి చాట్ల రవి కస్తూరి తిరుపతి వెల్దుర్తి రవికుమార్ గుండుక శంకర్ బిల్ల నవీన్ బిల్లా పురుషోత్తం, ధర్పల్లి సితాయిపేట్ పద్మశాలి కుల బాంధవులు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

-ఎమ్మెల్యే వినోద్



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని గోల్ బంగ్లా బస్తీలో గౌస్ ఏ ఆజం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు ముక్తార్ ఆధ్వర్యంలో తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ఎల్లవేళలా ముస్లిం సోదరులకు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

# ఆడవాళ్లు మీకు జోహార్లు ప్రోగ్రాంలో సందడి చేసిన మహిళలు



**అక్షర విజేత కొండమల్లేపల్లి :**
స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవి మాత కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఆడవాళ్లు మీకు జోహార్లు అనే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు చిన్నారులు పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం ప్రతిభ చాటిన మహిళలకు చిన్నారులకు టీవీ యాంకర్ రవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఊరే జనార్ధన్, బచ్చు వెంకటేశ్వర్లు, గుమ్మడవల్లి జనార్ధన్, నిర్వాహక కమిటీ సభ్యురాలు గుమ్మడవెల్లి గీత, బండారు జయశ్రీ, గుమ్మడవెల్లి లావణ్య, కామిశెట్టి భాగ్యలక్ష్మి, దుండిగళ్ల మాధవి తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత



# వైద్య పట్టా పుచ్చుకున్న డాక్టర్ వంశీ నరేందర్ రెడ్డి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఒకమారుమూల ప్రాంతం లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించి పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో వైద్య విద్యను పూర్తి చేసి డాక్టర్ పట్టాను అందుకున్న శుభ తరుణంలో యువకుని తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఎర్రుపాలెం మండలంలోని నరసింహాపురం గ్రామానికి చెందిన శీలం జయలక్ష్మి వెంకటరామిరెడ్డి దంపతుల కుమారుడైన వంశీ నరేందర్ రెడ్డి ఈ ఘనత సాధించాడు. తల్లిదండ్రులు ప్రజాసేవలో రాజకీయ సేవ చేస్తూ ఆ సేవ చాలక తన తనయుడు కూడా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షతో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తూ నేడు జూనియర్ డాక్టర్ గా పట్టాను అందుకున్న సందర్భంగా అటు తల్లిదండ్రులకు గ్రామస్తులకు విద్యనందించిన గురువులకు పాఠశాలలకు,మండల ప్రజానీకానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన వంశీ నరేందర్ రెడ్డి కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు .మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ 10వ తరగతి ఫలితాలు పదికి పది సాధించి అదే పట్టుదలతో ఇంటర్మీడియట్లో బైపిసి గ్రూప్ తీసుకొని నీటిలో కోచింగ్ తీసుకొని ప్రథమ ప్రయత్నంలోనే ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకు స్టేట్ లెవెల్ లో మంచి ర్యాంకులు సాధించి సిద్ధిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 2018లో ఎంబీబీఎస్ లో ఫ్రీ సీట్ సాధించి అదేవిధంగా ఎంబిబిఎస్ తో పాటు జూనియర్ డాక్టర్ గా వైద్య విద్యను పూర్తి చేసి గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్న తరుణంలో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. ఈ సంతోషకరమైన వార్త మండల వ్యాప్తంగా వైరల్ వైరల్ అయినట్లు వారు తెలిపారు.ఇంకా మంచి ఉన్నతమైన చదువుల్లో రాణించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని మండల ప్రజానీకం గ్రామస్తులు కోరుతున్నారు.

# గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అందిస్తాం

**- కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి**




**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున భవిష్యత్తులో గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లను తప్పకుండా అందిస్తామని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం నగర శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో బంజారా, గిరిజన ఆత్మీయ సమ్మేళనం ఎస్సీ సెల్ అధ్యక్షులు కేతావత్ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి గిరిజనులు ఎంతో తోడ్పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్లు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడానికి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. ఈ సమస్య పై రాష్ట్రానికి హక్కు ఉన్నప్పటికీ కేంద్ర పరిధిలో ఉన్నందున చట్టం రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ 12 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కుల గణన నిర్వహించిన అనంతరం రిజర్వేషన్లు అందిస్తామన్నారు. ఇక మోడి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. దేశంలో రైతులు వ్యవసాయం చేయడానికి యత్నిస్తే ఎరువులు, పెట్టుబడి పెరిగిపోయిందని దాంతో కనీస మద్దతుధర అందడం లేదన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తామన్నారు. ఎన్డీయే సర్కారు రైతులకు మేలు చేయకపోగా అంబానీ, ఆదానీలకు రుణమాఫీ చేస్తునారని ఆయన ఆరోపించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30 లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సు సర్వీసును ఉపయోగించుకుంటున్నారని అన్నారు. అలాగే పది లక్షల ఆరోగ్య శ్రీ ని ఉపయోగించుకుంటున్నారన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలో వెయ్యి ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్యాయని అవి పూర్తిగా తాండ వాసులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, తారాచంద్ తదితరులున్నారు.

# అప్పుల బాధతో లక్ష్మీ ఆత్మహత్య



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ లక్ష్మి(38) భర్త బాబు మహిళ అప్పుల బాధ భరించలేక తీవ్ర మనస్థాపానికి లోనై ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో ఓబులాపూర్ గ్రామ శివారులోని వెంకటేశ్వర్ల గుట్టపై గల చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి లక్ష్మీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి భర్త బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

## గోవర్ధనగిరి చెక్ పోస్టు వాహనాల తనిఖీల్లో నగదు స్వాధీనం చేసుకున్న ఎస్సై నందికర్



**అక్షర విజేత వీపనగండ్ల :** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి చెక్ పోస్ట్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కోడ్ భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించగా చెక్ పోస్ట్ వద్ద కర్నూలుకు చెందిన బట్టల వ్యాపారస్తులు మార్వాడి సంజయ్ తన ఏపీ,37సిపి,3159 గల కారులో 2 లక్షల 80 రూ" నగదును గోవర్ధనగిరి చెక్ పోస్ట్ దగ్గర ఎస్సై నందికర్ తనిఖీలు చేయగా కార్లో నగదు కనిపియడంతో పోలీస్ సిబ్బంది స్వాధీనం చేసుకొని సీట్ చేస్తున్నామని ఎస్సై నందికర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ సందర్భంగా కనీసం 50 వేల కన్నా మించి ఉన్నట్లయితే నగదును సీజ్ చేస్తామని ఎస్సై నందకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగదీష్ గౌడ్, వినోద్ కుమార్, హెూంగార్డు అంజి తదితరులు పాల్గొన్నారు

# దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతిలోనే ఉంది

**-నల్లగొండ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా బరిలో నూనె సురేష్**



**అక్షరవిజేత, దేవరకొండ :** నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం, ఉచిత విద్య వైద్యం లక్ష్యంగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎంపిగా బరిలో ఉంటున్నాను అని విద్యార్థుల రాజకీయ పార్టీ విఆర్పీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ అన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ ఎంపీ అభ్యర్థి నూనె సురేష్ మాట్లాడుతూ. నల్లగొండ జిల్లాలో సాగు తాగు నీరు కై పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి చేస్తాను అన్నారు. దేవరకోండ, నాగార్జునసాగర్, మునుగోడు,హుజుర్ నగర్ , కోదాడ , సూర్యాపేట ల నుండి కోత్త రైళ్ళు మార్గాలు కోసం కృషి చేస్తానని వారు అన్నారు. దేశంలో పది సంవత్సరాలుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న హమిని అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయటానికి పూనుకున్నారని వారు అన్నారు. బడా వ్యాపారులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేయటం జరిగిందని,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించ కుండా ,ఉన్న ఉద్యోగాలను తీసివేసి దేశంలో నిరుద్యోగులను రోడ్డు పాలు చేసిందన్నారు.ఈ ఎన్నికల్లో బీజేపీ కి నాలుగు వందల ఎంపి సీట్లు గేలిపిస్తే భారత రాజ్యాంగంను మారుస్తామని అంటున్నారు. పాలక ప్రభుత్వాలు అమలు కాని పథకాలను అమలు చేస్తామని అసత్య ప్రచారాలు చేసే వారి వల్ల ప్రజలకు జరిగే మేలు ఏమి లేదని ఆయన అన్నారు. దేశంలో రైతాంగం సమస్యలు పరిష్కారం చేయటంలో పాలకులు విఫలం కావడంతో దేశ రాజధాని ఢిల్లీలో రైతు ఉద్యమాలు జరుగుతున్నాయి అని వారు ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యలు జరగకుండా ఏలా ఆపాలి, ఉపాధి అవకాశాలు ఎలా కల్పించాలి అనే కనీసం జ్ఞానం లేని పార్టీలు ,ఎంత సేపు మేము అధికారంలోకి రావాలి మాకు ఓటు వేయండి అంటూ ప్రజల్ని మోసం చేయటం తప్ప పాలకవర్గ పార్టీల వల్ల ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. దయచేసి తెలంగాణా ప్రజలు ఈ సారి మార్పు కోసం విద్యార్థుల రాజకీయ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మద్దతు నిలిచి ,మీ ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను నల్లగొండ ఎంపీగా పార్లమెంటుకు పంపాలని,దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతిలోనే ఉందనే విషయం మర్చిపోకుండా మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఆయన తెలిపారు.

# చీపురుగూడెం చెక్ డ్యాం పనులు అడ్డగింత

**-ఆదివాసీ మహిళా రైతుకు అన్యాయం**

**- ఇంజనీర్లు, కాంట్రాక్టర్ తీరును ప్రశ్నిస్తున్న జనం**





**అక్షరవిజేత,జూలూరుపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని బేతాళపాడు గ్రామపంచాయతీ శివారు చీపురుగూడెం సమీపంలోని పెద్దవాగుపై ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 1.50 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను కొందరు ఆదివాసీ రైతులు ఆదివారం అడ్డుకున్నారు. టెండర్ ప్రక్రియ ద్వారా పనులను కైవసం చేసుకున్న కాంట్రాక్టర్ గత మూడు రోజుల క్రితం పెద్దవాగుపై చెక్ డ్యాం నిర్మాణానికి పనులను ప్రారంభించాడు. చెక్ డ్యామ్ నిర్మించ తలపెట్టిన ప్రాంతం శాస్త్రీయబద్ధంగా లేదని, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతాన్ని గుర్తించారని చీపురుగూడెం చెందిన ఆదివాసి రైతులు ఆరోపిస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టడం వలన వర్షాకాలంలో సాగుభూములు వరద నీటితో మునిగిపోతాయని, అంతేకాక చెక్ డ్యామ్ వద్ద వరద పోటెత్తి గ్రామం వైపు నీటి ప్రవాహం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు చెక్ డ్యామ్ నిర్మాణానికి ఏడాది క్రితం ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు సర్వేలు చేసి గుర్తించిన ప్రాంతం వేరే చోట ఉందని, ప్రస్తుతమున్న ఇంజనీర్లు ఆ ప్రాంతాన్ని మార్చి నిర్మిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాంతంలో ఆయకట్టు రైతాంగానికి కనీసం సమాచారం ఇవ్వకుండానే పనులను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. చెక్ డ్యామ్ నిర్మాణం వలన చీపురుగూడెం చెందిన నిరుపేద ఆదివాసి మహిళా రైతు బట్టు రుక్మిణమ్మ తనకు ఉన్న కొద్దిపాటి సాగుభూమి 229/2 సర్వే నంబరులో 1.06 కుంటలు పూర్తిగా మునిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ కొద్దిపాటి భూమిపైన ఆధారపడి తనతో పాటు తన ఇద్దరు కొడుకుల కుటుంబాలు జీవిస్తున్నామని ఈ చెక్ డ్యామ్ నిర్మాణం వలన పూర్తిగా భూమి నష్టపోవాల్సి వస్తుందని, పర్యవసానంగా మా కుటుంబ జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె బోరున విలపిస్తుంది. ఈ నేపథ్యంలోనే శనివారం నాడు పనులు అడ్డుకొని వేరేచోట నిర్మాణం జరపాలని విన్నవించుకోవడంతో ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు మా సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని చెప్పారని కానీ కాంట్రాక్టర్ వచ్చి మళ్ళీ పనులు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అంతేగాక కొంతమంది ఇంజనీర్లు మరియు కాంట్రాక్టర్ ఇక్కడ పనులు చేయాల్సిందేనని, అడ్డుకుంటే కేసులు పెట్టైనా పనులు చేయాల్సి వస్తుందని బెదిరిస్తున్నారని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదిమందికి ఉపయోగపడే విధంగా చెక్ డ్యామ్ నిర్మాణం ఉండాలని అంతేకాని పేదలు సాగు భూమి నష్టపోవడం మరియు వరద ప్రవాహంతో ఊరికి ఇబ్బందిగా నిర్మాణం మారడం సరైంది కాదని ఆదివాసి ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చెక్ డ్యామ్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి పేద రైతులకు నష్టం జరగకుండా న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ రైతులు కోరుతున్నారు.

# "జన"మంతా జాతరకు

**- పాలేరు నుంచి వందలాదిగా తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు**

**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన దయాకర్ రెడ్డి**



**అక్షర విజేత నేలకొండపల్లి :** తెలంగాణలో పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, జనం భారీగా తరలి వెళ్లారు.నాలుగు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పొంగులేటి అభిమానులు, ప్రజలు వందలాదిగా బస్సుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందని, ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. గతంలో తుక్కుగూడ సభానంతరం నిరంకుశ బీఆర్ ఎస్ కు బీటలు వారాయని, ఇప్పుడు ఈ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి... క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# కామ్రేడ్ కష్టజీవుల హక్కులకోసం మనం పోరాడాలి...!!

**-సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య**




**అక్షర విజేత మరిపెడ :** కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పోరాడిన వ్యక్తి తూము మల్లయ్యఅని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్యఅన్నారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో తూము మల్లయ్య సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షత వహించాగా అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూము మల్లయ్య కార్మికుల హక్కుల సాధనకు పోరాడారని పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశ, కార్మిక, కర్షక, ఉద్యోగ ,ఉపాధి కూలీల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో ముందుగా నడిచారన్నారు. తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోయినా హాస్పిటల్లో ఉండి కూడా ఎర్రజెండా పోరాటాలు నిర్వహణ పై ఆరా తీసే వారని తెలిపారు. దోపిడీ లేని సమాజం రావాలని నిరంతరం కోరుకునే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిపీ (ఎం) జిల్లా నాయకుడు గునిగంటి మోహన్, బోల్లం అశోక్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు అవుల మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,సిపిఎం మరిపెడ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, నాయకులు కొయ్యడ రామయ్య, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, షరీఫ్, నందిపాటి స్టాలిన్, చిన్ననాటి స్నేహితులు మేకల కృష్ణయ్య, చెన్నబోయిన వెంకన్న, షరీఫ్, మల్లన్న భార్య తూము మీనమ్మ, కుమారులు విజయ్, ప్రుత్విరజ్, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

**-ఎండ వేడి నుండి సరదా తీరడం కోసం బావుల్లోకి వెళ్లొద్దు**



**అక్షర విజేత వీపనగండ్ల :** వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలపట్ల తల్లిదండ్రుల అప్రమత్తంగా ఉండాలని వీపనగండ్ల ఎస్సై నందికర్ తెలిపారు. ఆదివారం నాడు వీపనగండ్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఎండవేడి నుంచి తీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలిసి సమీపంలోని చెరువులు, కుంటలు,బావులు వద్దకు ఈతకు వెళ్లకుండా చూసుకోవాలి అని తల్లిదండ్రులకు హెచ్చరిస్తున్నారు.ఈత సరదా కోసం వెళ్ళిన పిల్లలకు నీటిలో లోతు తెలియక ప్రమాదాలు బారినపడే అవకాశం ఉంటుంది.గతంలో ఈతకు వెళ్లిన విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినా సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఎండలు విపరీతంగా పెరుగుతున్నందున పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపించవద్దని కోరారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు చేతికిచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని తెలిపారు.మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే యజమానిపై కేసులు నమోదు చేసి చటపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు పిల్లలకు మెద శక్తిని ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలు కాలక్షేపం అయ్యేలా చూడాలని ఎస్ఐ నందికర్ తెలియజేశారు.

# ప్రయాణికుడికి క్షమాపణ చెప్పిన ఎయిర్ ఇండియా

**అక్షర విజేత :** విమానంలో తనకు విరిగిన కుర్చీ కేటాయించారంటూ ఓ ప్రయాణికుడు ఎయిరిండియా కంపెనీపై ట్విట్టర్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు. తాను ఈ నెల 4న ఢిల్లీ నుంచి బెంగళూరుకు వెళ్లానని, విండో సీటు కోసం రూ.1000 అదనంగా చెల్లించానని సదరు వ్యక్తి తెలిపాడు. అయితే తనకు విరిగిన కుర్చీ కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్ట్‌పై ఎయిర్ ఇండియా స్పందించి క్షమాపణలు చెప్పింది. తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.